

రాయచోటి పట్టణం రాయుడు కాలనీలో చిన్న మొహర్రం వేడుకలల్లో పాల్గొన్న రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గురువారం 17 జూలై 2025


# పనితీరు మెరుగుపరచుకోండి..





**కడప కలెక్టరేట్, జులై 16 : ప్రభాతవార్త**

ప్రభుత్వ పథకాల అమలులో, అర్జీల పరిష్కారంలో క్రింది స్థాయి అధికారులు నిర్లక్ష్యం వీడి పనితీరు మెరుగుపరచుకొని, బాధ్యతాయుతంగా, జవాబుదారితనంతో పనిచేయాలని ఇన్చార్జి కలెక్టర్ మరియు జెసి అదితి సింగ్ అన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ హాల్లో వీఆర్వోలు, సచివాలయ అడ్మిన్స్ వెల్ఫేర్ సెక్రటరీలు,మండల గ్రామ సర్వేయర్ల తో ఐవీఆర్ఎస్ లో వచ్చిన ఫీడ్ బ్యాక్ నివేదికల పనితీరుపై డి.ఆర్.ఓ విశ్వేశ్వర నాయుడు తో కలసి ఇన్చార్జి కలెక్టర్ మరియు జెసి అదితి సింగ్ సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ మరియు జెసి అదితి సింగ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సేవలలో వేగం, నాణ్యత, పారదర్శకత ముఖ్యమన్నారు. క్రింది స్థాయి అధికారులు పనితీరులో ప్రమాణాలు పెంచుకోవాలన్నారు. ప్రజలతో కలిసి మెలిసి మమేకం కావాలని, చట్ట ప్రకారం ప్రభుత్వ మార్గదర్శకాలు మేరకు పని చేయాలని సూచించారు. ఏలాంటి సమస్య అయినా కాలయాపన చేయకుండా వేగంగా స్పందించి చర్యలు చేపట్టి నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులకు త్వరితగతిన పరిష్కారం చూపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ సేవలు, పథకాలపై ప్రజలు సంతృప్తికరంగా ఉన్నారా లేదా అనే అంశాలపై ఐవిఆర్ఎస్ ద్వారా( ఫీడ్ బ్యాక్) మనోభావాలను సేకరిస్తోందని తెలిపారు. ఇందులో ప్రధానంగా మూడు ప్రశ్నలు ఉన్నాయని అవి అధికారులు అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారా, అధికారులు నోటీసులు జారీ చేశారా, దరఖాస్తును పరిశీలించి ఫీల్డ్ విజిట్ చేశారా అన్న అంశాలపై ఇప్పటివరకు ఐవిఆర్ఎస్ ద్వారా సేకరించిన ఫీడ్ బ్యాక్‌లలో పనితీరు మెరుగ్గా లేని వారిని గుర్తించి పిలవడం జరిగిందన్నారు. ఇకపై క్రింది స్థాయి అధికారులు పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఐవిఆర్ఎస్ నివేదికలపై ముఖ్యమంత్రి కార్యాలయం, చీఫ్ సెక్రటరీ స్థాయిలో మోనిటరింగ్ ఉందని తెలిపారు. ప్రభుత్వ పథకాల అందజేత, అర్జీలు పరిష్కారం చూపడంలో తీవ్ర జాప్యం చేయడం, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పని చేయాలన్నారు అన్నారు. ఐవిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ నివేదికలలో పనితీరు మెరుగ్గా లేని అధికారులపై తహసిల్దార్లు విచారణ పూర్తి చేసి రిపోర్ట్ అందజేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ అధికారి మురళీకృష్ణ,మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర, జడ్పీ డిప్యూటీ సీఈవో సుబ్రమణ్యం, తహశీల్దార్లు, సర్వేయర్లు, వీఆర్వోలు, సచివాలయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు కుచ్చుటోపి

**అంగళ్ళు ఓపి స్టేషన్ ముట్టడి మహిళలు రాస్తారోకో**

**న్యాయం జరిగేంతవరకు అందోళన విరమించం**

**సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తాం : సిఐ**



బాధిత మహిళలతో మాట్లాడుతున్న సిఐ

**కురబలకోట, జులై 16 ప్రభాతవార్త :**

అంగళ్ళులో వెలసిన సంస్థ డిపాజిట్ల పేరిట వసూళ్ళు చేసి భారీ మొత్తంలో స్వాహా చేసి మోసగించిందంటూ మహిళలు బుధవారం అంగళ్ళు ఓపి స్టేషన్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. తమ వద్ద అధికసంఖ్యలో మహిళలు చేరడంతో భారీగా డబ్బులు వసూలు చేసి డిపాజిట్ చెల్లించకపోవడంతో మోసపోయామని గ్రహించి మహిళలు పోలీసులను న్యాయం చేయాలని ఆశ్రయించారు. మూడునెలల క్రితం ఈ సంస్థ అంగళ్ళులోని కదిరిరోడ్డులో అద్దె భవనంలో ఏర్పాటు చేశారు. ఒక్కో మహిళ నుంచి రూ.3120లు చొప్పున డిపాజిట్ పేరిట వసూలు చేశారు. వారానికి స్టాక్ లిస్టు రిజిష్టర్ పేరిట 100షీట్లు ఇచ్చి నెంబర్లు రాస్తూ పిలప్ చేస్తే ఒకొక్క షీటుకు రూ.50లచొప్పున రూ.5వేలు చెల్లిస్తామనిసంస్థ నిర్వాహకులు నమ్మబలికారు. దీంతో మహిళలు కురబలకోట, గుర్రంకొండ, తంబళ్లపల్లె, పుంగనూరు, మదనపల్లె, వాయల్పాడు, పెద్దమండ్యం, రాయచోటి, ములకలచెరువు, బి.కొత్తకోట తదతర ప్రాంతాల నుంచి వేలాది మంది డిపాజిట్లు చెల్లించి చేరారు. అంతేకాకుండా వారి అనుచరులను, స్నేహితులను ఈ స్కీమ్‌లో చేర్పిస్తే ఒకొక్కరికి రూ.1000ల చొప్పున అధనంగా ఇస్తామని నమ్మబలికినట్లు పేర్కొన్నారు. ఇలా ఈ సంస్థను స్థాపించి 100రోజుల్లోనే ఇవ్వాల్సి న వారికి పైకాన్ని సరిగా ఇవ్వలేకపోవడంతో తాము మోసపోయామని గ్రహించి పోలీసులను ఆశ్రయించినట్లు పిర్యాదులో పేర్కొన్నారు. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి సంస్థలోని రికార్డులును పరిశీలించి అందులో పనిచేస్తున్న వారిని అదుపులోకి తీసుకొన్నారు. మహిళలు తాము చెల్లించిన డిపాజిట్లు చెల్లించాలంటూ నినాదాలుచేస్తూ రాస్తారోకో చేపట్టారు. పోలీసులు ఎంత సర్దిచెప్పినా తమకు న్యాయం జరిగే వరకు భీష్మించుకొని కుర్చున్నారు. బాధితుల నుంచి రాతపూర్వకంగా ఫిర్యాదులు పోలీసులు స్వీకరించారు. ఈ సందర్భంగా మదనపల్లె రూరల్ సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ ఈ సంస్థపై సమగ్రవిచారణ జరిపి ఎంతటి వారినైనా వదిలేది లేదని బాధితులకు తగు న్యాయం చేస్తానని తెలిపారు. ఇలాంటి పైనాన్స్ సంస్థలు తీరు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



అంగళ్ళులో రాస్తారోకో నిర్వహిస్తున్న మహిళలు

### ప్రాజెక్టులలో నీళ్ళు ఉన్న

# చెరువులకు వదలని నీరు

**పులివెందులలో ఆర్టికల్చర్ అభివృద్ధికి పెద్దపీట అంటూ గొప్పలు**

**సాగునీరు లేక రోజుకు 20 కి పైగా బోర్లు వేస్తున్న రైతులు**

**విన్నవించుకున్న నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు**

**మేము మరమత్తులు చేస్తామన్న అడ్డోగోలు వేస్తున్న వైనం**

**పట్టించుకొని కూటమి నాయకులు**

**ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి**

**పులివెందుల జులై 16 : ప్రభాతవార్త**



మాట్లాడుతున్న ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

నియోజక వర్గానికి సాగునీరు అందించే ప్రాజెక్టులు అయిన చిత్రావతి, పైడిపాలెం రిజర్వాయర్లలో పుష్కలంగా నీళ్ళతో ఉన్న ఆయకట్టు ప్రాంత చెరువులకు నీళ్ల వదలకుండా అన్నదాతలకి చుక్కలు చూపిస్తూ ఉన్నారని దీనికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సెక్రటేరియట్‌లోని పిబీసీ డి.ఈకి ఆయకట్టు ప్రాంతానికి నీళ్ళు విడుదల చేయాలని ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి కోరారు. అనంతరం సెక్రటేరియట్ ఆవరణం వద్ద మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎర్రబెల్లి, భూమయ్యగారిపల్లి చెరువులకు నీళ్ల వదలమని అధికారులను అడిగితే మోటర్లు పనిచేయలేదు అని ఒకసారి ట్రాన్స్ఫర్లు పని చేయలేదని మరోసారి సాకులు చెబుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. సరే మరమ్మతులు మేము చేపిస్తామంటే కూటమి నాయకులే చేయాలి మీరు చేయకూడదు అంటూ అధికారులు చేయనివ్వడం లేదు అని వాళ్లు చేయరు మమల్ని చేయనివ్వరు అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరిగే ప్రతి సమావేశంలో చంద్రబాబు నాయుడు పులివెందులను హార్టికల్చర్ హబ్ గా అభివృద్ధి చేస్తున్నాం అని చెప్తున్నారని కానీ ఇక్కడ చూస్తే సాగు నీరు పై ఆధార పడ్డ రైతులకు అధికారులు చెరువులకు నీళ్ల వదలకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని అన్నారు.ఇక్కడ కూటమి నాయకులు రైతులు ఆవేదనను పట్టించుకోవడం లేదు అన్నారు. రైతులు సాగునీరు కోసం ప్రతి రోజు 20 కి పైగా బోర్లు వేసుకుని లక్షల రూపాయలు ఖర్చు పెట్టుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు నిద్ర మేల్కొని ఆయకట్టు చెరువులకు నీళ్ల నింపాలని ఆయన కోరారు. అలాగే పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో హౌసింగ్ నిర్మాణ పనులపై డిఇ వాసుదేవ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రజలు నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్ కిషోర్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప, వైసీపీ నాయకులు గంగాధర్ రెడ్డి ,అంబకపల్లి బాబు రెడ్డి, బలరామిరెడ్డి, సాంబశివారెడ్డి, చంద్రమోళి తదితరులు పాల్గొన్నారు.

# రీసర్వే పక్కాగా చేయాలి : ఇంచార్జి కలెక్టర్





**కడప కలెక్టరేట్, జులై 16 : ప్రభాతవార్త**

జిల్లాలో భూ రీసర్వేను పక్కాగా నిర్వహించాలని మండల, గ్రామస్థాయిలో తహసిల్దార్లు సర్వేయర్లు, వీఆర్వోలను ఇంచార్జి కలెక్టర్ మరియు జేసీ అదితి సింగ్ ఆదేశించారు. బుధవారం విజయవాడ నుండి భూముల రీ సర్వే, రెవెన్యూ సమస్యలు తదితర అంశాలపై అదనపు సీసీఎల్ఏ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి నక్కల ప్రభాకర్ రెడ్డితో అన్ని జిల్లాల జాయింట్ కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీసీలో రాష్ట్ర రెవెన్యూ స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ భూముల రీ సర్వే, రెవెన్యూ సమస్యల వల్ల ఏ ఒక్కరు అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, పేదలందరికీ ఇల్లు వంటి పథకాలకు అనర్హులు కాకూడదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందాలన్నా రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాన్ని ప్రతి ఒక్కరు నిబద్ధతతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే పెండింగ్లో ఉన్న భూ సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీసీఎల్ఏ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి నక్కల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాల్లో భూముల రిసర్వే పై ప్రత్యేక శ్రద్ధ వహించి పకడ్బందీగా నిర్వహించాలన్నారు. భూముల రిసర్వే ప్రక్రియ రెవెన్యూ శాఖ లో అతి ముఖ్యమైన అంశమని అన్నారు. ఎలాంటి జాప్యం, నిర్లక్ష్యం వహించారాదని అన్నారు.ప్రజలు రెవెన్యూ సమస్యల వల్ల ఇబ్బందులు పడకుండా తహసిల్దారులు అగ్రికల్చర్ ఆఫీసర్లతో తో ప్రతి రోజు సమన్వయం చేసుకొని స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పరిష్కరించాలన్నారు. వ్యవసాయ అధికారులు అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి ఆధార్ వెరిఫికేషన్ తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. అలాగే జాయింట్ ఎల్పీఎం సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఆర్టీవోలు,జాయింట్ కలెక్టర్లు ఈ అంశాలపై మోనిటరింగ్ చేయాలన్నారు. 13 నోటిఫికేషన్, డిఎల్ఆర్, ఎఫ్‌పిఓఎల్ఆర్‌లను పెండింగ్ లేకుండా చూడాలన్నారు. సీసీఎల్ఏ వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం కడప కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్ లో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలపై వచ్చిన అర్జీలు ఎక్కడా కూడా పెండింగ్ లేకుండా చూడాలన్నారు.జిల్లాలో ఫేజ్ 1 లో ఉన్న భూముల రిసర్వే వేగవంతంగా, పకడ్బందీగా ఈ నెలాఖరి లోపల పూర్తి చేయాలన్నారు. భూముల రిసర్వే లో రెవెన్యూ, సర్వే ల్యాండ్ శాఖల అధికారులు నేరుగా రైతుల వద్దకే వెళ్లి క్షేత్రస్థాయిలో రికార్డులను పరిశీలించి సమస్యలను పరిష్కరించాలన్నారు. భూ రికార్డులను ఏలాంటి లోటుపాట్లను లేకుండా అప్డేట్ చేయాలని అన్నారు. ఇందుకు ఆయా తహసీల్దార్, వి ఆర్ ఓ లు భాధ్యత గా విధులు నిర్వహించాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి తప్పనిసరిగా వ్యవసాయ అధికారులు ఆధార్ అప్డేషన్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, సర్వే ల్యాండ్ అధికారి మురళీకృష్ణ,జిల్లా వ్యవసాయ శాఖ జేడి చంద్రా నాయక్,రెవెన్యూ అధికారులు, సర్వే ల్యాండ్స్ సిబ్బంది, తదితరులు పాల్గొనగా, వీసీలో తహసిల్దారులు, సర్వేయర్లు వ్యవసాయ అధికారులు, పాల్గొన్నారు.

# కన్నీటి పరమమైన హనుమనుగుత్తి గ్రామం

**స్వగ్రామంలోనే మృతురాలు వైష్ణవి అంత్యక్రియలు**

**యర్రగుంట్ల జులై 16 ప్రభాతవార్త**

యర్రగుంట్ల మండల పరిధిలోని హనుమాను గుత్తి గ్రామంలో విషాదఛాయలు వెన్నంటాయి. మృతురాలు వైష్ణవి అంత్యక్రియలు బుధవారం హనుమానుగుత్తి గ్రామంలో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో జన సందోహం తో కన్నీటి పర్వం మధ్య వైష్ణవి అంత్యక్రియలు నిర్వహించారు. గండికోటలో వైష్ణవి హత్య జరిగిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఈ హత్య వెనుక సమీప బంధు ఉన్నట్లు పోలీసు వర్గాలు తెలియజేశారు. వైష్ణవి హత్య కేసును పోలీసులు ఒక ఛాలెంజ్ గా తీసుకొని ఛేదిస్తున్నారు. గండికోట ప్రాంతాన్ని కర్నూలు రేంజ్ డీఐజీ ప్రవీణ్ కుమార్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లు ఉదయం పర్యటించారు. ఈ సందర్భంగా కర్నూలు రేంజ్ డీఐజీ ప్రవీణ్ కుమార్ ఈ కేసు కు సంబంధించి వివరాలు పై కీలకమైన వాక్యాలు చేశారు. వైష్ణవి హత్య విన్న వార్త హనుమనుగుత్తి గ్రామంలో కన్నీటి పరమమై విషాదఛాయలు నేరుకున్నాయి. అయ్యో.. పాపం అంటూ గ్రామ ప్రజలు బోరున విలపించారు.



# తెలుగు తమ్ముళ్ల ఘర్షణలో ముగ్గురికి గాయాలు

**పెద్దమండెం జూలై 16 ప్రభాతవర్త**

నియోజకవర్గంలో రెండు వర్గాలుగా తెలుగు తమ్ముళ్లు గత సంవత్సర కాలంగా ఘర్షణ పడుతున్నారు ఈ విషయం తెలిసిందే ఇటీవల గ్రామ కమిటీల్లో నిర్వహణలో అబ్జర్వర్లకు కూడా చుక్కెదురైంది మాజీ ఎమ్మెల్యే జయశంకర్ వర్గం ప్రస్తుత ఇంచార్జ్ జై చంద్రబాబు రెడ్డి వర్గంలో విభేదాలతో గ్రామ కమిటీలు ఎన్నిక తలనొప్పిగా మారింది దీంతో అబ్జర్వర్లను మార్చిన ప్రయోజనం లేకపోయింది దీంతో తంబళ్లపల్లె నియోజకవర్గం టిడిపి అధిష్టానానికి పెద్ద తలనొప్పిగా మారింది ఈ నేపథ్యంలో బుధవారం మండలంలో ఇరు వర్గాల మధ్య తీవ్రంగా గొడవ జరిగి గాయాలైన పరిస్థితి బుధవారం అబ్జర్వర్ దేవ రెడ్డి శ్రీనివాసులు నియోజకవర్గం అబ్జర్వర్ దినేష్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మండలంలో కమిటీల ఎంపికపై హాజరయ్యారు ఈ విషయం ఒక వార్త తెలిసింది రెండో వర్గానికి ఆలస్యంగా తెలిసింది రహస్యంగా ఒకరి ఇంట్లో ఒక వర్గం తోనే కమిటీ ఎన్నిక జరపాలని చూశారు ఈ విషయం గ్రహించి రెండో వర్గం హాజరు కావడంతో ఇరువర్గాలను మిషన్ కాంపౌండ్ లో హాజరై సమస్య పరిష్కరించాలని చూశారు అయితే ఒకే టిడిపి వర్గంలో ఉన్న ఇరువర్గాలు మాటా మాటా పెరిగి ఘర్షణ వాతావరణం ఏర్పడి కుర్చీలతో కొట్టుకున్నారు ఈ ఘర్షణలో ముగ్గురికి గాయాలయ్యాయి ఈ విషయం తెలిసిన పోలీసులు ఎస్సై వెంకటేశ్వర్లు సంఘటన స్థలానికి చేరుకొని ఇరు వర్గాలను చదరగొట్టారు దీంతో పరిస్థితి సద్దుమణిగింది ఇక చేసేది లేక అబ్జర్వర్లో తిరుగు ప్రయాణమై వెళ్లిపోయారు అయితే ఈ సమస్య పరిష్కారం కాకపోవడానికి కారణం సీనియర్ టిడిపి నాయకులకు గుర్తింపు లేకపోవడం ఇన్చార్జి నాయకులు జయసుధ రెడ్డి వారిని కలుపుకోకపోవడం తీవ్ర పరిమాణాలకు దారితీస్తుంది ఈ సమస్య ఇప్పటిలో పరిష్కారం కానట్లే నని సీనియర్ నాయకులు విశ్లేషిస్తున్నారు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ వైసీపీ నాయకు లే రాజ్యమేలుతున్నారు . పార్టీ కోసం కష్టపడిన వారికి ప్రాధాన్యత లేకపోవడంతో ఈ ఘర్షణలకు తావిస్తోంది దాని స్పష్టంగా తెలుస్తుంది దీనిపై అరుస్తానం కు తంబళ్లపల్లె నియోజకవర్గం పెద్ద తలనొప్పిగా మారిందని చెప్పవచ్చు



ఘర్షణ పడుతున్న తెలుగు తమ్ముళ్లు

### దేశం కోసం మధ్యవర్తిత్వంపై

# అవగాహన ర్యాలీ

**పీలేరు జూలై 16 ప్రభాతవార్త:**

స్థానిక జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో దేశం కోసం మధ్యవర్తిత్వం అనే అంశంపై బుధవారం న్యాయవాదులు, పోలీసులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును ఉద్దేశించి జూనియర్ సివిల్ జడ్జి గురు అరవింద్ మాట్లాడుతూ ప్రధానంగా వాజ్యానికి ప్రత్యామ్నాయంగా మధ్యవర్తిత్వాన్ని ఎంచుకుని కక్షిదారులతో చర్చించి కేసులకు పరిష్కార మార్గం చూపాలన్నది సుప్రీంకోర్టు భావనని తెలిపారు. న్యాయస్థాన పరిధిలో పెండింగ్లో వివాహ వివాదాలు, ప్రమాద క్లెయిమ్లు, గృహహింస, చెకౌబౌన్స్ కేసులు, వాణిజ్య వివాదాలు, సర్వీసు విషయాలు, క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, వినియోగ దారుల వివాదాలు, రుణ రికవరీ, కేసుల విషయంలో కక్షిదారులకు అవగాహన కల్పించి వీలైనంత సత్వరమే కేసులను పరిష్కరించుకునేలా చూడాలని కోరారు. అనంతరం స్థానిక ఉర్దూ ఉన్నతపాఠశాల నుంచి జడ్జి న్యాయవాదులు, పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మధ్యవర్తిత్వంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనందకుమార్, న్యాయవాదులు అశోక్కుమార్రెడ్డి, ద్వారకనాథ్రెడ్డి, వెంకటేశ్వర్ ప్రసాద్, కోర్టుసిబ్బంది, పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## వైష్ణవి హత్యలో ప్రియుడు లోకేష్ పాత్ర లేదు : డీఐజీ

ప్రొద్దుటూరు జూలై 15 ప్రభాతవార్త



జమ్మలమడుగు నియోజకవర్గంలోని గండికోటలో ఇంటర్ విద్యార్థిని వైష్ణవి హత్యలో ప్రియుడు లోకేష్ పాత్ర లేదని కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ వెల్లడించారు. బుధవారం వైష్ణవి హత్య జరిగిన ప్రాంతాన్ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో పాటు ఆయన పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రియుడి లోకేష్ తో బైక్ లో గండికోటకు వచ్చిన వైష్ణవి, సీసీ పుటేజీ రికార్డు సమయం నుండి రెండు గంటల వ్యవధిలోనే ప్రియుడు లోకేష్ గండికోట నుండి ఒంటరిగా బయటకు వెళ్ళాడని, ఈ హత్య లో ప్రియుడి పాత్ర లేదని రాష్ట్ర డిఐజి కోయ ప్రవీణ్ వెల్లడించారు. వైష్ణవి హత్య కేసును అన్ని కోణాల్లో విచారణ చేపడుతున్నామని, బుధవారం మధ్యాహ్నం తాము అనుమానిస్తున్నట్లుగానే ఆధారాలు కనుగొన్నామని, విచారణను మరింత వేగవంతం చేసి పూర్తి వివరాలు రాత్రి 9 గంటల లోపల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మీడియాకు వెల్లడిస్తారని తెలిపారు. ఈ సమావేశంలో డిఐజి తో పాటు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వరరావు, అర్బన్ సీఐ లింగప్ప, పొద్దుటూరు సిఐలు ఎస్ఐలు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి

బద్వేలు అర్బన్, జూలై 16, (ప్రభాత వార్త)



ప్రతి విద్యార్థి చిన్న వయసు నుంచే కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అప్పుడే చదువు నేర్పిన గురువులకు, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి గుర్తింపు తెచ్చిన వారవుతారని బద్వేల్ పట్టణం పూసలవాడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శేషాద్రి అన్నారు, బుధవారం గోపవరం మండలం శీలం వారి పల్లె ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తిరుమల ట్రస్ట్ బెంగళూరు వారి సహకారంతో ఉచితంగా విద్యాసామాగ్రిని పూసలవాడ హెచ్ఎం శేషాద్రి, ఉపాధ్యాయుడు రామచంద్రయ్య,ఎం. రవిశంకర్ చేతుల మీదుగా అందజేశారు, అనంతరం వారు మాట్లాడుతూ అన్ని దానాలలోక్కల విద్యాదానం చాలా గొప్పదని తద్వారా చదువుకొని మంచి స్థాయికి ఎదిగినప్పుడు వారికి చేసిన సహాయాన్ని ఎప్పటికీ చిరస్థాయిగా గుర్తుపెట్టుకుంటారన్నారు, ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు వారు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చోరీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:

బద్వేల్ అర్బన్ ,ఏప్రిల్ 16, ప్రభాత వార్త



బద్వేల్ మండలం శంకరాపురం గ్రామాన్ని బుధవారం బద్వేల్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణ్ మరియు బద్వేల్ రూరల్ ఎస్ ఐ శ్రీకాంత్ లు సందర్శించి అక్కడే గ్రామ ప్రజలకు పలు సూచనలు చేశారు. ఇందులో భాగంగా ఇండ్లలో దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నందున సిసి కెమరాలు ఏర్పాటు చేసుకొని జాగ్రతగా ఉండాలన్నారు. ఎవరైనా బ్యాంకు నుండి ఫోన్ చేస్తున్నాము అని చెప్పి ఓటిపి, ఏటీఎం కా ర్డు నెంబర్లు అడిగితే చెప్పకుండా సైబర్ నేరాలు బారినపడకుండాఉండాలన్నారు. యువత మత్తుపదార్థాలు (డ్రగ్స్ ) దూరంగా వుండాలని,వాటివల్ల జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. ముఖ్యంగా గ్రామములో ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనపడిన ఎటువంటి సమస్యలు తలెత్తినా ఎటువంటి గొడవలు పడకుండా పోలీస్ వారిని సంప్రదించి సమస్యలు శాంతియుతంగా పరిష్కారం చేసుకోవాలన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

బద్వేల్ అర్బన్, జూలై 16, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వ పథకాలుపేదలకు వరం లాంటివని ఏపీజీబీ మేనేజర్ దుష్యంత్ కుమార్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జిల్లాలో గ్రామ స్థాయి జన సురక్ష కార్యక్రమం లో భాగంగా అట్లూర్ మండలం, కావసముద్రం గ్రామం లో బుధవారం సామాజిక భద్రత పథకాలు అయినటువంటి పి ఎమ్ ఎస్ పి వై పి ఎం జె బి వై, ఏపీ వై, తదితర పథకాలతో పాటు డిజిటల్ మోసాల గురించి వివరించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామం లో ని ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్సు కలిగి ఉండాలన్నారు, ఇన్సూరెన్సు ఉపయోగాలు ,పెన్షన్ ,ఆన్లైన్ మోసాలు గురించి తెలియజేస్తూ ఇన్సూరెన్సు లేని వారికి బ్యాంక్ లో కానీ ,ఆర్థిక అక్షరాస్యత కేంద్రం లో గాని ఇన్సూరెన్సు చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం నోడల్ ఆఫీసర్ మాట్లాడుతూ కార్యక్రమంలో తెలిపిన విషయాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ రాయుడు, సి ఎఫ్ ఎల్ కౌన్సిల్ సిద్ధారెడ్డి నాగలక్ష్మి, హరికృష్ణ వీవోఎస్ సుజాత ఫీల్డ్ అసిస్టెంట్ గోపాల్ పాల్గొన్నారు

## సింగారెడ్డి జయరామిరెడ్డిని పరామర్శించిన దాసరి రవిశంకర్

వేంపల్లె జూలై 16 (ప్రభాత వార్త)



జిల్లా టీడీపీ కార్యదర్శి సింగారెడ్డి జయ రామి రెడ్డి గత 5 రోజులుగా ఆరోగ్యం బాగలేకపోవడంతో కడప లోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న పులివెందుల జనసేన పార్టీ నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్ బుధవారం కడప కు వెళ్లి ఐసీయు లో ఉండి చికిత్స పొందుతున్న సింగారెడ్డి జయ రామి రెడ్డి ని కలిసి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను జయరామి రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం హాస్పిటల్ డాక్టర్ తో మాట్లాడి జయరామి రెడ్డి ఆరోగ్య స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు. రక్త కణాలు తగ్గిపోవడంతో నీరసించిపోయారని , ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారని దాసరి రవిశంకర్ అన్నారు. తాటిమాకుల పల్లె నాగిరెడ్డి, ఇడుపులపాయ చంద్రాయుడు , గువ్వల మురళి, సింగారెడ్డి చిన్న ఓబుళరెడ్డి తదితరులు జయరామి రెడ్డి ని పరామర్శించారు.

## అనారోగ్యంతో మృతి చెందిన తండ్రి

### అంతిమయాత్ర లో పాల్గొనేందుకు వచ్చిన కొడుకు మృతి

బద్వేలు అర్బన్, జూలై 16, (ప్రభాత వార్త)

గోపవరం మండలం కాలువ పల్లె గ్రామంలో మునెల్లి సుబ్బరాయుడు (76 ) అనారోగ్య కారణాలతో మృతి చెందారు. తండ్రి మరణ వార్త విన్న కుమారుడు మునెల్లి వెంకటసుబ్బయ్య బుధవారం నెల్లూరు నుండి సొంతం గ్రామానికి చేరుకుని అంతిమ కార్యక్రమానికి కావాల్సిన వస్తువులు బద్వేలు లో తీసుకుని గ్రామానికి చేరుకుని తండ్రి మృతదేహం దగ్గర ,కుప్ప కూలడంతో బంధువులు హుటాహుటిన వెంకటసుబ్బయ్య ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే గుండెపోటుతో మృతి చెందినట్లు తెలిపిన వైద్యులు తెలిపారు. తండ్రి అంతిమయాత్రకు వచ్చి కొడుకు గుండెపోటుతో మరణించడంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

## మానవత్వంతో మానవత సంస్థ కు 10 వేలు విరాళం..

సుండుపల్లె, జూలై 16, ప్రభాతవార్త:



మండల పరిధిలోని మానవతా సంస్థకు ఏటిగడ్డ రావపల్లికు చెందిన యం. యువరాజు వారి తండ్రి స్వర్గీయ ఎం కృష్ణంరాజు జ్ఞాపకార్థంగా మానవతా సమస్తకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని మానవతా సమస్త చైర్మన్ మిన్నమరెడ్డి గంగిరెడ్డికి బుధవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో మానవతా సభ్యులు రెడ్డయ్య రాజు, మానవతా మండల కోశాధికారి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తి మృతి

చిన్నమండెం జూలై 16 ప్రభాత వార్త:

మండలంలోని చిన్నమండెం గ్రామం దేవపట్ల రోడ్డు సమీపంలో రాయచోటి మదనపల్లి ప్రధాన రహదారిలో బుధవారం సాయంత్రం ఆర్టీసీ బస్సు ను ద్విచక్రవాహనం ఢీకొన్న సంఘటన లో వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు కేశాపురం గ్రామం దేవళం పేట కు చెందిన ఉసిరికాయల ఆది నారి కుమారుడు వీరాంజనేయులు (40) బుల్లెట్ ద్విచక్ర వాహనం లో అదే గ్రామానికి చెందిన పూలకుంట శీను తో కలిసి చిన్నమండెం నుండి దేవళంపేటకు వెళ్తుండగా మదనపల్లి వైపు నుంచి రాయచోటికి వెళ్తున్న బస్సు ఢీకొంది. ఈ ఘటనలో వీరాంజనేయులు అక్కడికక్కడే మృతి చెందాడు.శీనుకు తీవ్ర గాయాలయ్యాయి.అతన్ని తిరుపతి ఆసుపత్రికి తరలించారు .ఈ మేరకు వారిబంధువు లు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.మృతునికి భార్య ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.మృతుడు ఇటీవలే గల్ఫ్ దేశం నుంచి వచ్చాడు.ఇక్కడికి వచ్చి మృత్యు వాత పడడంతో అతని కుటుంబంలో విషాదం నెలకొంది,

## తంబళ్లపల్లె అభివృద్ధి జయచంద్రారెడ్డి తోనే సాధ్యం.

తంబళ్లపల్లె జూలై 16 ప్రభాతవార్త ః



తంబళ్లపల్లె నియోజకవర్గం అభివృద్ధి తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్రారెడ్డితోనే సాధ్యమని తంబళ్లపల్లె మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి ధీమాగా చెప్పారు. బుధవారం జేసీ ఆర్ ఆదేశాల మేరకు తంబళ్లపల్లె మండల కేంద్రంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి టిడిపి కార్యక్రమానికి టిడిపి నాయకులు శ్రీకారం చుట్టారు. మసీదు వీధి, కృష్ణానగర్, విశ్వనాథ వీధి, వెంకటేశ్వర వీధిలలో టిడిపి, కూటమి నాయకులు ఏడాది కూటమిపాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు పంచిపెట్టారు. ప్రజలు తంబళ్లపల్లెలో ప్రభుత్వ అభివృద్ధి పథకాలు అందడం తోపాటు ప్రశాంత జీవితం గడుపుతున్నామని రాష్ట్రంలో చంద్రబాబు పాలన తోపాటు తంబళ్లపల్లె అభివృద్ధికి జయచంద్ర రెడ్డి కృషి అభినందనీయమన్నారు. ఆయన వెంట మహిళా నాయకురాలు సిద్ధమ్మ, తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరసింహులు, మండల వికలాంగుల సంఘం అధ్యక్షుడు రామాంజులు, రషీద్ భాషా, మునాఫ్, ఐసుల కిట్ట కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవినీతి అధికారుల పై చర్యలు తీసుకోవాలి

### పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న

ఎడ్యుకేషన్ జూలై 16 ప్రభాతవార్త :

పులివెందుల నియోజకవర్గం వేంపల్లి మండల కేంద్రంలో బిసి బాలికల వసతి గృహంలో మరమ్మతులు చేయకపోయినప్పటికీ పూర్వపు జిల్లా బీసీ అధికారి,నిర్మాణ బాధ్యత అధికారి లక్షలాది రూపాయలు నిధులు స్వాహా చేశారని అవినీతికి పాల్పడ్డారని జిల్లా కలెక్టర్ స్పందించి విచారణకు ఆదేశించి సస్పెండ్ చేయాలని పిడియస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న డిమాండ్ చేశారు. బుధవారం రాయలసీమ ప్రాంతీయ కార్యాలయంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మరమ్మత్తులు కోసం ప్రభుత్వ పరిధిలో నడుస్తున్న ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీ వసతి గృహాలకు నిధులు విడుదల చేశారని, వేంపల్లిలో వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ బీసీ బాలికల వసతి గృహం మరమ్మతులు చేయకపోయినా కానీ, మరమ్మత్తులు చేసినట్టు పూర్వపు బీసీ జిల్లా సంక్షేమ శాఖ అధికారి మరియు వసతి గృహ నిర్మాణ అధికారి ఇద్దరు కలిసి బోగస్ బిల్లులు మంజూరు చేసుకొని లక్షలాది రూపాయలు నిధులు స్వాహా చేశారన్నారు. ఈ విషయమై జూన్ 28వ తేదీ నాడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ఆన్ లైన్ ద్వారా జిల్లా బిసి అధికారులకు ఫిర్యాదు చేసిన ఎటువంటి స్పందన లేదన్నారు. ప్రస్తుత జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారులు అవినీతి చేసిన అధికారులకే వారు వత్తాసు పలుకుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పిడియస్ యు జిల్లా అధ్యక్షుడు ఎన్.నాగేశ్వరరావు,పిడియస్ యు జిల్లా నాయకులు మహేష్, దిలీప్ రెడ్డి, హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు మా పల్లెకు మెటల్ రోడ్డు ..

సుండుపల్లి, జూలై 16, ప్రభాతవార్త:



మండల పరిధి లోని మడితాడు గ్రామలోని భయనేని వారి పల్లెకు ( హరిజనవాడ) మట్టి రోడ్డు సరిగా లేక చాలా కాలము నుండి వర్షం కురిస్తే మొత్తం బురద మయము అయ్యేది ఆ దారిన నడవాలంటే కష్టంగా ఉండేదని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి కె.వి రమణయ్య తెలియజేశాడు. ఈ విషయమును మడితాడు గ్రామ సర్పంచు ముల్లంగి. రెడ్డమ్మ దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే ఆమె స్పందించి పంచాయతీ నిధుల నుంచి రోడ్డుపై గ్రావెల్ మట్టి వేసి బుధవారం రోడ్డు తయారు చేయడం జరిగింది. గత ఎన్నో సంవత్సరాలుగా దారిన నడవాలంటే కష్టంగా ఉన్నటువంటి రోడ్డు బాగుపడడం భయనేని హరిజనవాడ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ సదరు గ్రామ సర్పంచి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యార్థులకు విద్యాసామాగ్రిని పంపిణీ

పులివెందుల,జూలై 17, ప్రభాత వార్త:




పులివెందుల మండల పరిధిలోని గోటూరు గ్రామంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాల, పట్టణంలో ని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం మరియు మనో వికాస పాఠశాల నందు విద్యార్థులకు పోరుమామిళ్ల మండలంలోని చిత్తా శౌరి రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ సహకారంతో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతుల ఆధ్వర్యంలో వారి ప్రతినిధి ఎల్. ప్రసాద్ రెడ్డి విద్యా సామాగ్రినీ అందించారు. పులివెందుల మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల గోటూరు, సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం మరియు మనోవికాస పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలు 136 మందికి 420 నోటు పుస్తకాలు, సెయింట్ ఆన్స్ మరియు మనోవికాస పాఠశాలలో 113 మందికి స్కూల్ బ్యాగులు, నూతన దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని పేద పిల్లలకు కొంత సహాయం అందించాలనే ఉద్దేశంతో ఈ పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరై సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అభివృద్ధికి సహకరించని ప్రభుత్వం..

కడప కార్పొరేషన్ జూలై 16 ప్రభాతవార్త:



కడప అభివృద్ధి కోసం జనరల్ బాడీ సమావేశంలో కార్పొరేటర్లు కలిసి 15 వ ఫైనాన్స్ నిధులు కోసం తీర్మానం చేసాము.. కానీ తీర్మానాన్ని ప్రభుత్వానికి పంపలేదనీ కడప నగర మేయర్ కె.సురేష్ బాబు, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాషా, ఎమ్మెల్సీ రామ చంద్రారెడ్డి లు విమర్శించారు. న్యాయ పరంగా మేము వెళ్లడంతో.. ఆమోదం తెలిపినట్లు వారు తెలిపారు. బుడ్డాయి పల్లి పకీరుపల్లి దొంగల చెరువు గురువు రెడ్డి కుంట ఇలా చుట్టుపక్కల చెరువులు కారణంగా చిన్నపాటి వర్షానికి రోడ్లపై నీరు చేరుతున్నాయి. వరద కాలును నిర్మించామని తెలిపారు. బుధవారం కడపలో 15 ఫైనాన్స్ వర్క్స్ భూమి పూజ కార్యక్రమంలో 29వ డివిజన్ డిష్ జిలాని, 26 వ డివిజన్ త్యాగరాజు, 27 వ డివిజన్ జహీర్, 35 వ డివిజన్ షంషీర్, 34 వ డివిజన్ అలీ అక్బర్, 33 వ డివిజన్ గౌస్ బాషా (చాక్లెట్), 36 వ డివిజన్ రఫీ, 38 డివిజన్ మక్బూల్ బాషా, 37 వ డివిజన్ సమ్మెట బసవరాజ్, 39 వ డివిజన్ షేక్ పీరూల్లా, 47 వ డివిజన్ పాకా సురేష్, 31డివిజన్ అజ్మతుల్లా, 30 డివిజన్ షఫీ ల ఆధ్వర్యంలో సిసి రోడ్లు, డ్రైనేజీలకు భూమి పూజలు, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో. నాయకులు , యానాదయ్య, బి హెచ్ ఇలియాస్, జయ చంద్రారెడ్డి, రామ మోహన్ రెడ్డి, సిందె రవిచంద్ర, మదన్మోహన్ రెడ్డి, గుంటి నాగేంద్ర, ఎ ఎం.కిరణ్, దాసరి శివ, , ఓ బాలకొండయ్య, పవర్ అల్తాఫ్, కెసిఆర్ కన్స్ట్రక్షన్ సుధాకర్ రెడ్డి, రాజా, ఈటే రామచంద్రయ్య, టిపి వెంకటసుబ్బమ్మ పాల్గొన్నారు.

## మెగా రక్తదానం శిభిరానికి అపూర్వ స్పందన

ప్రొద్దుటూరు అర్బన్, జులై 16, ప్రభాతవార్త :



బుధవారం ప్రొద్దుటూరు స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక శివాలయం సెంటర్ లో నిర్వహించిన మెగా రక్త దాన శిబిరం విజయవంతం అయ్యింది. ఈ రక్త దాన శిభిరం జిల్లా ప్రవత్వ ఆసుపత్రి వారి సహకారంతో నిర్వహించారు ఈ రక్తదాన శిబిరం నందు ఉద్యోగులు, వ్యాపారస్తులు, విద్యార్థులు స్వచ్ఛందంగా పాల్గొని ప్రవత్వ ఆసుపత్రికి 52 యూనిట్లు అందచేశారు. ఈ రక్త దాన శిబిరం నందు మున్సిపల్ కమిషనర్ రవిచంద్రరెడ్డి, మాజీ ఎంపిపి మల్లెల రాజారాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ భాష, సీమాంధ్ర బిసి సంక్షేమ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు మాట్లాడుతూ పట్టణంలోని స్వచ్ఛంద సేవా సంస్థలు ఐకమత్యంతో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం చాలా సంతోషం అని తెలిపారు. గత 3నెలల నుండి వేసవి కావడంతో రక్తదాతల నుండి స్పందన తక్కువగా ఉండేదని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త నిల్వను దృష్టిలో పెట్టుకొని ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ క్యాంపు నందు రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి మాకు సహకరించిన దాతలకు పాత్రికేయులకు పొద్దుటూరులోని స్వచ్ఛంద సేవా సంస్థలు సంయుక్తంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే భవిష్యత్తులో అన్ని స్వచ్ఛంద సేవా సంస్థలు కలిసి మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. అలాగే ఈ రక్తదాన శిబిరం వద్ద ప్రముఖ ఆసుపత్రులు హోలీ స్టిక్ మరియు హారిక ఆసుపత్రి వారు రోగులకు ఉచితము గా వైద్య పరీక్షలు నిర్వహించారు. అలాగే పట్టణంలోని సాయి కృప ల్యాబ్ వారు రక్త గ్రూప్ నిర్ధారణ కార్యక్రమం చేశారు. ఈ రక్తదాన శిబిరంలో పొద్దుటూరు పట్టణంలోని స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

పీలేరు జూలై 16 ప్రభాతవార్త :



పంచాయతీ కార్మికులకు వస్తువులు పంపిణీ చేస్తున్న సర్పంచ్

గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని పంచాయతీ సర్పంచ్ డాక్టర్ షేక్ హబీబ్ బాష తెలిపారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో "నమస్తే సఫాయ్ కర్మచారి" కార్యక్రమం నిర్వహించి కార్మికులను అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కార్మికుల అమూల్యమైన సేవలను తాము ప్రజలకు కూడా వివరిస్తామని అన్నారు. అంతేకాకుండా వీరి సేవలు అభినందనీయమైనవని చెప్పారు. అనంతరం సర్పంచ్ కార్మికులకు తువ్వాళ్లు, ముసుగులు, చేతి తొడుగులు పంపిణీ చేశాము. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో లతీఫ్ ఖాన్, వార్డు సభ్యులు ఉదయ్, మలికార్జున రెడ్డి, సచిన్ అనే ఖాదర్, కాలేష, పర్మాష్, అబిద్, పిక్కా రమణ, షాజహాన్, నాగరాజ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పీలేరులోని ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ అధికారుల తనిఖీలు

పీలేరు జూలై 16 ప్రభాతవార్త:



తనిఖీలు చేస్తున్న విజిలెన్స్ అధికారులు

పీలేరులోని ఎరువుల దుకాణాలపై తిరుపతి విజిలెన్స్ అధికారుల బృందం ఆకస్మిక నిఖీలు నిర్వహించింది. బుధవారం పట్టణంలోని శ్రీనివాస ఫర్టిలైజర్స్ లో సంబంధించి క్యాల్షియం, మగ్నిషియం, సల్ఫేట్ గ్రీన్ స్టార్ కంపెనీకి సంబంధించి గోదాములో నిల్వ ఉన్న 6.5 మెట్రిక్ టన్నుల బరువున్న 130 బస్తాలను అమ్మకాలు నిలుపుదల చేశారు. జేటిఆర్ ఆగ్రో హై ఈల్డ్స్ ప్రైవేట్ లిమిటెడ్ దుకాణంలో 30.5 లీటర్ల పురుగుల మందులకు సంబంధించి సరైన పత్రాలు లేనందున వాటి అమ్మకాలను రద్దు చేశారు. ఈ సందర్భంగా విజిలెన్స్ సిఐ ఎస్. చంద్రశేఖర్ మాట్లాడుతూ డీలర్లు విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు నాణ్యమైనవి ఎమ్.ఆర్.పి ధరకంటే ఎక్కువకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో కళ్యాణదుర్గం ఏడిఏ ఏఎన్ యల్లప్ప, రాయచోటి టీఏ పవన్, పీలేరు మండల వ్యవసాయ అధికారిణి ఒ. రమాదేవి, ఎఇఓ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణ చర్యలు చేపట్టాలి

పోరుమామిళ్ల రూరల్, జూలై ప్రభాత వార్త:



పోరుమామిళ్ళ మండలం లోని పుల్లివీడు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ రైతులు అవసరం మేరకే ఎరువులు వాడుకోవాలి .పంటల బీమాను సద్వినియోగం చేసుకోవాలి, రైతులకు అందుబాటులో జొన్నలు విత్తనాలు చిరుసంచుల పథకం క్రింద పంట సాగు చేసే రైతులకు ఉచితంగా అందిస్తామని తెలిపారు. ప్రధాన మంత్రి పసల్ భీమా దిగుబడి ఆధారిత పంటలు అనగా కంది,జొన్న, మినుము,ఉల్లి,పంటలకు ఈనెల 31 వ తేదీ వరకు చివరి అవకాశం ఉంది అని తెలిపారు. అలాగే వరి పంటకు ఆగస్ట్ 15 వతేది వరకు చివరి అవకాశం ఉందన్నారు. తదుపరి గ్రామంలో సాగు చేసిన మొక్కజొన్న పంటను రైతులతో కలసి పరిశీలించి కత్తెర పురుగు నివారణ కు తగు సూచనలు సలహాలు అందించారు. ఇమామేక్టిన్ బెంజేట్ ఒక లీటరు నీటిలో 0.5 గ్రాములు కలిపి పిచికారీ చేయాలి అన్నారు.అవసరం మేరకే క్రిమిసంహారక మందులు వాడుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సర్పంచ్ రఘునాథ రెడ్డి , మండల వ్యవసాయ అధికారి కె.చంద్ర మోహన్ రెడ్డి , ఉద్యాన శాఖ అధికారి శ్రీనివాసులు రెడ్డి, గ్రామ ఉద్యాన సహాయకురాలు గురు మహేశ్వరి , గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నూలివీడులో పొలం పిలుస్తోంది కార్యక్రమం

గాలివీడు, జులై 16(ప్రభాతవార్త):



మండలంలోని నూలివీడు రైతు సేవాకేం ద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వ హించినట్లు మండల వ్యవసాయాధికారిణి గౌత మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ వేరుశనగ పంటలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులు గురించి, డ్రోన్ యొక్క ఉపయోగాలు, అదిపనిచేసే విధానం గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ, ఏఈఓ, వీహెచ్ఓలు పాల్గొన్నారు.

## గాలివీడు యువతికి డాక్టరేట్ ప్రదానం



గాలివీడు, జులై 16(ప్రభాతవార్త):

యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్ ఉర్దూ విభాగంలో పరిశోధన విద్యార్థిని నాజియాకు పీహెచ్డీలో డాక్టరేట్ ప్రదానం చేఇసనట్లు ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. నాజియా గాలివీడు పట్టణం పెద్దూరులో నివాసం ఉంటున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.అమానుల్లా ఎంబీ పర్యవేక్షణలో జరిగిన వైవావోస్‌లో ఈ డాక్టరేట్‌ను అందుకున్నట్లు తెలిపారు. దక్షిణ భారత మహిళా సాహిత్యంలో హాస్యం-వ్యంగ్యం అనే అంశంపై ఆమె తన సిద్ధాంత గ్రంథం సమర్పించారు. ఎక్స్ ట్రనల్ ఎగ్జామినర్‌గా డా.నౌషాద్‌హుస్సేన్ వ్యవహరించారు. డాక్టరేట్‌ను పొందిన నాజియాను పలువురు స్థానికులు ప్రసంసించగా కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యకు అధిక ప్రాధాన్యత-ఎమ్మెల్యే

దువ్వూరు, జూలై 16, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు అలాగే కస్తూరిబా పాఠశాలలను అభివృద్ధి చేసి బాలికలకు విద్యను అందించే దుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన దువ్వూరుకు సమీపం లోని కస్తూరిబా పాఠశాల యందు 37లక్షలతో నిర్మించిన కంప్యూటర్ అలాగే సైన్స్ ల్యాబ్‌లను ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశా లలో విధ్యార్థుల క్రమశిక్షణ, ఉపాధ్యాయులు చక్కగా చదువు చెప్పడం సంతోషదాయకం అన్నారు. జిల్లాలో 12కస్తూరిబా పాఠశాలలు ఉండగా నియోజికవర్గంలోనే 4కస్తూరిబా పాఠశాలలు, జూనియర్ కా లేజి ఏర్పాటుచేశామన్నారు. ఒకొక్క జూనియర్ కాలేజీ ఏర్పాటుకు 2కోట్ల 10లక్షల రూపాయలతో కళాశాల తరగతి గదులు, ల్యాబ్‌లే ఏర్పాటుచేస్తారని అందులో భాగంగా నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. సమగ్ర శిక్ష అభియాన్ కింద ఈ నిధులు కేటాయించారన్నారు. ప్రస్తుతం కస్తూరిబా పాఠశాల ఉపా ధ్యాయులు, విధ్యార్థులు కొన్ని సమస్యలు తన దృష్టికి తెచ్చారని సీసీ రోడ్డు అలాగే ప్రహారి గోడ, సీసీ కెమెరాల ఏర్పాటువంటి వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించామన్నారు. ఈ కార్య క్రమంలో ఎంఈఓ పద్మలత, భాస్కర్, ఎంపీడీఓ రామకృష్ణ, సమగ్రశిక్ష అభియాన్ ఈఈ గురివిరెడ్డి, మండల టీడీపీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణా రెడ్డి, దువ్వూరు టౌన్ ఇంచార్జ్ పాపినే ని రాంబాబు, సంజీవరెడ్డి, రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రమైన దువ్వూరులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలను కలుసుకున్నారు.

## ఎర్రబల్లె డిస్ట్రిబ్యూటరీకి నీరు విడుదల

దువ్వూరు, జూలై 16, ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఎక్కువ విస్తీర్ణం గల ఎర్రబల్లె డిస్ట్రిబ్యూటరీ కాలువకు కేసీ కాలువ నుండి బుధవారం నీరు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాసనపల్లె కేసీ కాలువ నీటి సంఘం అధ్యక్షుడు ఎస్.రామసుబ్బారెడ్డి, ఏఈ పవన్‌కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రస్తుతం కేసీ కాలువలో 4అడుగుల నీరు వస్తుందని ఆ నీటిని తూము ద్వారా విడుదల చేశామన్నారు. రైతులు నీటిని పొదుపుగా వాడుకొని నారుమళ్లు సాగు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మదార్ వల్లి, చంద్రశేఖర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ పంటకు రాయితీలు

దువ్వూరు, జూలై 16, ప్రభాతవార్త:

మండలంలో ఎవరైనా ఆయిల్ ఫామ్ పంట సాగు చేసుకుంటే ఉద్యానవన శాఖ ద్వారా రాయితీ అందిస్తామని ఆ శాఖ అధికారి రామకృష్ణ తెలిపారు. బుధవారం గుడిపాడు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అమర్‌నాథ్ రెడ్డి, ఉద్యానవణ శాఖ అధికారి రామకృష్ణలు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంటను ఎవరైనా సాగు చేస్తే హెక్టారుకు 29వేల రూపాయలు అందిస్తామన్నారు. అలాగే 4సంత్సరాల పాటు మొక్కల యాజమాన్యం అంతర్ పంటలు సాగు చేసేందుకు ఎకరాకు రూ 10వేల సబ్సిడి అందుతుందన్నారు. మాధవి, రైతులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలు విస్మరించిన కూటమి ప్రభుత్వం



**బద్వేలు అర్బన్, జూలై 16, (ప్రభాత వార్త)**

మున్సిపల్ ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, యూనియన్ జిల్లా అధ్యక్షులు కె. నాగేంద్ర బాబు లు సంయుక్తంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తయినప్పటికీ ఇంజనీరింగ్ కార్మికులకు నైపుణ్యం గల వేతనాలు చెల్లించలేదని, మున్సిపల్ కార్మికులకు గత రాష్ట్రవ్యాప్త సమ్మె సందర్భంగా ప్రభుత్వం అంగీకరించిన ఒప్పందాలకు జీవోలు జారీ చేయకపోవడం, ఆప్కాస్ సంస్థను సైతం రద్దు చేసి ప్రైవేట్ ఏజెన్సీలను ప్రోత్సహించాలనుకోవడం, 60 సంవత్సరాలు నిండిన కార్మికులను బలవంతంగా పదవీ విరమణ చేయించడం కూటమి ప్రభుత్వనికి మంచిది కాదన్నారు. ఈ చర్యలన్నీ కార్మిక వర్గాన్ని విస్మరించడమేనన్నారు. స్థానిక మున్సిపాలిటీలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మరియు ఎక్స్ గ్రే షి యాలు, చెల్లించకపోవడం చాలా బాధాకరమని, గత సమ్మె కాలపు వేతనం మంజూరు చేయలేదని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సైతం అమలు చేయలేదని, పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వవలసిన రక్షణ పరికరాలను సైతం ఇచ్చేందుకు అనుమతులు లేవని చెప్పడం హాస్యాస్పదమన్నారు. మరమ్మతులకు గురైన చెత్త తరలించు వాహనాలను మరమ్మత్తులు చేయించడంలో వంతులు వేసుకోవడం అధికారులకు తగదని ఇప్పటికైనా బడుగు బలహీన వర్గాల కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు మున్సిపల్ అధికారులు కృషి చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు గంగనపల్లె నాగార్జున,సగిలి సీనియర్ కార్మికుడు వెంకటరమణ, యూనియన్ పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు దియ్యాలహరి, ప్రధాన కార్యదర్శి దియ్యాల నాగేంద్రబాబు, ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు



**మైదుకూరు, జూలై 16, ప్రభాతవార్త:**

నాణ్యమైన మరియు అనుమతి కలిగిన ఉత్పత్తులను మాత్రమే రైతులకు విక్రయించాలి. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డీఎస్పీ పి.మల్లికార్జునరావు మరియు ఏడీఏ సంగు. వెంకటేశ్వర్లు,ఆయా దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు చేసిన విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ మరియు వ్యవసాయ శాఖ అధికారులు. మైదుకూరు మండలంలోని విత్తనాలు,ఎరువులు మరియు పురుగుమందుల దుకాణాల్లో విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ డీఎస్పీ పి. మల్లికార్జున రావు మరియు కర్నూల్ డిఆర్ సి ఏడీఏ సంగు వెంకటేశ్వర్లు,యస్ .గోవర్ధన్ టెక్నికల్ ఏవో ,జేడీఏ కార్యాలయం కడప వారు కలసి యం. కృష్ణమూర్తి ఏడిఏ మైదుకూరు మరియు స్థానిక మండల వ్యవసాయ అధికారి ఈ. బల గంగాధర్ రెడ్డి సమక్షంలో ఆకస్మిక తనిఖీలు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ పి.మల్లికార్జున రావు ఆయా దుకాణాల్లో రిజిస్టర్లు తనిఖీ చేసి రికార్డులు సక్రమంగా రాసి ఉంచుకోవాలి అని డీలర్లను హెచ్చరించారు. రైతులకు నాణ్యమైన మరియు అనుమతి కలిగిన వాటిని మాత్రమే రైతులకు విక్రయించాలన్నారు. ఆయా దుకాణాల్లో సరిఅయిన పత్రాలు లేని వాటిని పరిశీలించి అమ్మకాల నిలుపుదల చేశారు. ఎరువుల నియంత్రణ చట్టం ప్రకారం అనుసరించి వ్యాపార లావాదేవీలు కొనసాగించాలి అన్నారు. డిబిటి మిషన్ ద్వారా రైతుల వివరాలు నమోదు చేసి రైతులకు ఎరువులు విక్రయించాలి అన్నారు. ఏడీ ఏ యస్.వెంకటేశ్వర్లు దుకాణాల్లో ఉన్న స్టాక్ నిల్వలను పరిశీలించి ,పారం ఓ లు అనుమతి కలిగి ఉన్నాయా లేదా అలాగే కాలం చెల్లిన ఉత్పత్తులు ఏమైనా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. రైతులకు అమ్మిన ప్రతి వాటికి నగదు బిల్లు అందించి డీలర్ దగ్గర కూడా ఒక బిల్లు ఉంచుకోవాలి అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన నిర్ణీత ధరలకు మాత్రమే ఉత్పత్తులను రైతులకు విక్రయించాలన్నారు.ప్రతి రోజు స్టాక్ బోర్డ్, ధరల పట్టికను అప్డేట్ చేసి ఉంచాలన్నారు. లైసెన్స్ లు లేకుండా వ్యాపార లావాదేవీలు కొనసాగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా దుకాణాల డీలర్లు పాల్గొన్నారు.

## ఫార్మసీ కళాశాలలో ఏకపక్ష విచారణ తగదు

**కరస్పాండెంట్ రామ్మోహన్ రెడ్డి**

**మదనపల్లి క్రైమ్ జూలై 16 ప్రభాతవార్త.**



కృష్ణచైతన్య ఫార్మసి కళాశాలలో జిల్లా సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ (డీడీ ) ఏకపక్ష విచారణ చేయడం తగదని ఆ కళాశాల కరెస్పాండెంట్ రామ్మోహన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం కృష్ణ చైతన్య ఫార్మసి కళాశాల గేటు వద్ద రామ్మోహన్ రెడ్డి. డైరెక్టర్లు మల్లికార్జునరెడ్డి, శశికుమార్ రెడ్డి, గోపాలరెడ్డిలతో కలసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలకు సంబంధించి కొత్త సొసైటీని ఏర్పాటు చేసుకుని కళాశాల నిర్వహించామన్నారు. ఈ విషయమై హైకోర్టులో వివాదం నడవగా తమకు అనుకూలుగా హైకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. రెండు నెలల క్రితం ఓ వర్గం కళాశాలను దౌర్జన్యం గా అక్రమించుకున్నాని నడుపుతున్నారన్నారు. ఈ విషయాలన్నీ తాము డీడీ దృష్టికి తీసుకెళ్లేందుకు వస్తే కళాశాల గేట్లు మూసివేసి దౌర్జన్యం చేస్తున్నారన్నారు. కోర్టులో కేసు నడుస్తున్నా సాంఘిక సంక్షేమ డీడీ కృష్ణ విచారణకు రావడం హైకోర్టు ఉత్తర్వులను ఉల్లఘిం చడమే అన్నారు. కేవలం ఏకపక్ష ధోరణితో డీడీ వచ్చి ఓ వర్గాన్ని మాత్రమే విచారించడం వలన, విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారన్నారు. పార్మసి కళాశాల విద్యార్థులకు ఏ విధంగా నష్టం కలిగించినా ఊరుకోమన్నారు.

## మంత్రి లోకేష్‌ను కలిసిన రాష్ట్ర హాజ్ కమిటీ సభ్యులు

**మదనపల్లె, జూలై 16 ప్రభాతవార్త :**



మంత్రిని కలిసిన పఠాన్‌ఖాదర్‌ఖాన్

మంత్రి నారాలోకేష్‌ను బుధవారం అమరావతిలో రాష్ట్ర హాజ్ కమిటీ సభ్యులు, రాయచోటీ పరిశీలకులు పఠాన్ ఖాదర్‌ఖాన్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర హాజ్ కమిటీసభ్యులుగా తనను నియామకం చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ముస్లిం సమాజానికి తగిన రీతిలో న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. మైనార్టీల సంక్షేమం పట్ల మంత్రి చూపిన శ్రద్ధ అభినందనీయమన్నారు. అదే విధంగా తెలుగుదేశం పార్టీ బలోపేతానికి శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. ముస్లిం మైనార్టీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## తైలేరియా వ్యాధి సోకకుండా సంకరజాతి

# పశువులకు టీకాలు తప్పనిసరి



**లక్కిరెడ్డిపల్లి; జూలై 16, ప్రభాత వార్త**

సంకరజాతి పశువులకు తైలేరియా వ్యాధి ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తగా టీకాలు తప్పనిసరిగా వేయించాలని పశు సంవర్ధక శాఖ ఉపసంచాలకులు డాక్టర్ మాల కొండయ్య పేర్కొన్నారు బుధవారం మండలంలోని దిన్నెపాడు నరసింహారాజు గారి పల్లి వడ్డేపల్లి గ్రామాలలో సంకరజాతి పశువులకు టీకాలు వేశారు ఈ సందర్భంగా మాలకొండయ్య మాట్లాడుతూ ముఖ్యంగా తైలేరియా వ్యాధి అనగా పశువులకు పిడుదులు ఎక్కువగా వస్తాయని దీంతో పశువు విడుదల వల్ల రక్తహీనత కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటాయన్నారు దీనివలన అధిక జ్వరం రక్తహీనత లింప్ గ్రంధులు వాచుతాయి వల్ల పశువులు చనిపోతాయి అన్నారు కాబట్టి ప్రతి రైతు ఆర్థిక నష్టం కలవకుండా ఉండాలంటే పశువులకు కచ్చితంగా టీకాలు వేయించాలన్నారు అంతేకాకుండా మూడు నెలలు పైబడిన దూడలకు పెద్ద పశువులకు ఈ టీకాలు తప్పనిసరిగా వేయించాలన్నారు ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డాక్టర్ బెనర్జీ పశువర్ధక శాఖ అధికారి డాక్టర్ మహేష్ డాక్టర్ మధుసూదన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాధి నిరోధక టీక కార్యక్రమం



**సుండుపల్లె, జూలై 16, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రాయవరం పీహెచ్ సి పరిధి లోని రాయవరం నందు వ్యాధినిరోధక టీకా కార్యక్రమం డాక్టర్. శేఖర్ రెడ్డి రికార్డ్స్ తనిఖీ చేసారు. గర్భవతులకు అవగాహనా కల్పిస్తూ ప్రతి ఒక్కరు మంచి పౌష్టికహారం తీసుకోవాలని పాలు గుడ్డు ఆకు కూరలు మాంసం తీసుకోవాలని. గర్భవాయువు రాకుండా రెండు డోసులు టీడీ టీకా వేసుకోవాలని, ప్రతి ఒక్కరు ప్రభుత్వ హాస్పిటల్ నందు కాన్పు కావాలని చెప్పారు. ఈ ప్రోగ్రాం నందు ఎంపీహెచ్ ఇ ఓ. వీర నారాయణ పాల్గొన్నారు.

## గర్ల్స్ హాస్టల్‌ను తనిఖీ చేసిన ఎంపీడీవో



**రామాపురం జూలై 16 ప్రభాతవార్త**

మండలంలోని నీలకంరావు పేటలో ఎస్సీ బాలికల వసతి గృహాన్ని ఎంపీడీవో జాషువా బుధవారం తనిఖీ చేశారు ఈ సందర్భంగా హాస్టల్లోని స్టాక్ ను వంటశాలను డార్మెట్ రూములో బాత్రూంలను బాలిక హాజరు రికార్డులను మెనూ చార్టులను పరిశీలించి సంతృప్తి చేశారు ప్రభుత్వం బాలికల విద్య వసతులు పట్ల ప్రత్యేక దృష్టి సారించిందని హాస్టల్లో బాలిక ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు పాఠశాలకు వెళ్లేటప్పుడు వచ్చేటప్పుడు ఎవరైనా ఆగతాయిలు ఆడపిల్లల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారా అన్ని విషయాలు పై వార్డెన్ దృష్టి సాధించాలని సూచించారు పదవ తరగతి 100 ఉత్తీర్ణత ఫలితాలు సాధించాలన్నారు. వార్డన్ అనుపమ హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## టి.బి. ముక్త భారత్ కోసం రెడ్డి సంక్షేమ సంఘం పౌష్టికాహార సహాయం

**పీలేరు, జూలై 16 ప్రభాతవార్త:**



నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తున్న పులి సత్యనారాయణ రెడ్డి

టి.బి. ముక్త భారత్ అభియాన్‌లో భాగంగా, రెడ్డి సంక్షేమ సంఘం – కలికిరి మండలం వారు సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి టి.బి. (క్షయ) వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లను బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం కలికిరి మండల కేంద్రంలోని హోటల్ ధరణి ప్రాంగణంలో ఏర్పాటు చేయబడింది. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు పులి సత్యనారాయణ రెడ్డి, అన్నమయ్య జిల్లా అదనపు డి.ఎం.హెచ్.ఓ డాక్టర్ రమేష్ బాబు, అలాగే సంఘ సభ్యులు దొరబాబు రెడ్డి, అమరనాథ్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ఇట్లంవారిపల్లి సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. మొత్తం 15 మంది టి.బి. రోగులకు ఒక్కొక్కరూ నెల రోజుల పాటు సరిపడే రూ.500 విలువైన పౌష్టికాహార కిట్లు అందించబడ్డాయి. ఒక్కో కిట్‌లో బెల్లం 1 కేజీ, శనగ గింజలు 0.5 కేజీలు, గోధుమపిండి 2 కేజీలు, రాగి పిండి 1 కేజీ, ఆయిల్ 0.5 లీటర్, కందిపప్పు 0.5 కేజీలు, శనగలు 0.5 కేజీలు ఉన్నాయి. ఈ కిట్లు ఆరు నెలల పాటు నిరంతరాయంగా అందజేయనున్నట్లు సంఘ అధ్యక్షులు పులి సత్యనారాయణ రెడ్డి తెలిపారు. డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ, "టిబి వ్యాధి పట్ల సమాజం సానుకూల దృష్టితో ముందుకు రావడం ఆనందకరం. ఇటువంటి సహకారం కొనసాగితే 2027 నాటికి టి.బి. రహిత భారత్ సాధ్యం అవుతుంది" అని అన్నారు. మేడికుర్తి పి.హెచ్.సి. వైద్యురాలు డాక్టర్ కావ్య గంధ మాట్లాడుతూ, "టి.బి. రోగులు ఖచ్చితంగా వ్యక్తిగత పరిశుభ్రత పాటించి, వేళకు మందులు తీసుకోవాలి" అని సూచించారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ, "పౌష్టికాహార కిట్లు టి.బి. రోగుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషిస్తాయి. దాతలు ఈ విధంగా ముందుకు రావడం అభినందనీయం" అని అన్నారు. అలాగే, ప్రతి టి.బి. రోగిని దత్తత తీసుకుని కిట్లు అందించే విధంగా ఇతరులు కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. టి.బి. పర్యవేక్షకుడు నాగిరెడ్డి మాట్లాడుతూ, "ప్రస్తుతం టి.బి.కు అవసరమైన అన్ని రకాల నిర్ధారణ పరీక్షలు మరియు చికిత్సలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో పూర్తిగా ఉచితంగా అందుతున్నాయి. ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి డబ్బులు ఖర్చు చేయకూడదు" అని ప్రజలకు సూచించారు.

## వైసిపికి కార్యకర్తలే బలం

**నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్**



పూజల్లో పాల్గొన్న దృశ్యం

**మదనపల్లె, జూలై 16 ప్రభాతవార్త :**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమంటూ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. బుధవారం రూరల్ మండలంలోని పొన్నూటిపాలెం పంచాయితీ రామిరెడ్డిగారిపల్లె గ్రామదేవత ముత్యాలమ్మ జాతరలో ఆయన మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డితో కలసి పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి గ్రామస్థాయిలో కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కూటమి ప్రభుత్వంచేపడుతున్న ప్రజా వ్యతిరేక విదానాలను ప్రజల్లో వివరించాలన్నారు. ఏడాది పాలనలో ప్రభుత్వం విఫలం చెందిన వైఫల్యాలను ప్రజలకు తెలియజేసి వైకాపాను బలోపేతం చేయాలన్నారు. గతంలో వైకాపా అదికారంలో ఉన్నప్పుడు జగన్‌మోహన్‌రెడ్డిచేపట్టిన పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో వైకాపా గెలిపొందేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిప్పలి నరసింహారెడ్డి, మల్లికార్జునరెడ్డి, ఈశ్వర్‌నాయక్, నరసింహులు, భానుప్రకాష్‌రెడ్డి, మంజులమ్మ, శారదారెడ్డి, నాగమణి, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవ కేంద్రాలను సంప్రదించాలి



**యర్రగుంట్ల జులై 16 ప్రభాతవార్త**

మండల పరిధిలోని చిలంకూరు గ్రామంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించా. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి సుజన కుమారి మాట్లాడుతూ 80 రాయితీ తో పురుగు మందులు పిచికారీ చేసే డ్రోన్స్ అందచేస్తున్నట్లు తెలిపారు. వీటి కొరకు ఆసక్తి కలిగిన అర్హత వున్న రైతులు ఆ గ్రామ రైతు సేవా కేంద్రాలలో సంప్రదించలసిందిగా కోరారు. ప్రత్తి, మినుము పంటలలో వచ్చే తెగుళ్ల గురించి వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలను గురించి వివరించారు. పశువైద్య అధికారి మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం పశువులలో వచ్చే వ్యాధులు మరియు వాటి నివారణ చర్యల మీద అవగాహన కల్పించారు. ప్రస్తుతం పాడి రైతులకు పశువులకి అవసరమైన మినీ గోకులం షెడ్డు నిర్మించు కోవడానికి 90 రాయితీని, కోళ్లు మరియు గొర్రెల షెడ్డు నిర్మించు కోవడానికి 70 రాయితీని అందచేస్తున్నట్లు తెలిపారు. అలాగే పశువులకు అవసరమైన భీమా చేసుకోవడానికి 85 రాయితీని అందచేస్తున్నట్లు వివరించారు. మరిన్ని వివరాల కోసం దగ్గర లోని పశు వైద్య అధికారులను సంప్రదించ వలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కస్తూర్బా బాలికల పాఠశాల తనిఖీ



**సుండుపల్లె, జూలై 16, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కస్తూర్బా బాలికల పాఠశాలను బుధవారం మండల ప్రత్యేక అధికారి. సురేష్ కుమార్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా స్టూడెంట్స్ తో మాట్లాడి విద్య పట్ల శ్రద్ధ వహించి ఎలా చదవాలో పలు సూచనలు మరియు సలహాలు ఇవ్వడం జరిగింది. ప్రత్యేక అధికారి, తహసిల్దార్ మహబూబ్ చాంద్ కలిసి పాఠశాలలో గల స్టోర్ రూమ్, డార్మిటరీ, టాయిలెట్స్, బాత్రూమ్స్, వంటగది, భోజనశాల, కిచెన్ గార్డెన్‌ను సందర్శించి, అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ నాగేంద్ర రాజు,ఎంఈఓ 2 రవీంద్రా నాయక్, ప్రిన్సిపాల్ శివ శృతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విగ్రహ ధ్వంసంపై బహుజనసేన ఫిర్యాదు

**మదనపల్లె, జూలై 16 ప్రభాతవార్త :**



ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

బుద్దినికొండలో బుద్దిని విగ్రహ ధ్వంసం ఘటనకు సంబంధించి ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బుధవారం బహుజనసేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీచందు ఎస్సి కమీషన్ ఛైర్మెన్‌ను కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్దిని విగ్రహ ధ్వంసం సంఘటనకు సంబంధించి విధ్వంసకారులను అరెస్టు చేయాలని శాంతియుతంగా నిరసనచేస్తున్న బౌద్ద ఉపాసుకులు పిటిఎం శివప్రసాద్, ప్రజాసంఘాల నాయకులపై పోలీస్ కేసులు నమోదు చేయడం ఛైర్మెన్‌కు విన్నవించడం జరిగిందన్నారు. మదనపల్లెలో జరుగుతున్న పరిణామాలపై ఎమ్మెల్యే షాజహాన్‌బాషాతో ఫోన్‌లో మాట్లాడి తగు వివరణ తెలుసుకొని మదనపల్లెకు వస్తున్నట్లు తెలియజేశారు. ఈనెల 28న ఛలో మదనపల్లె కార్యక్రమానికి విజయవాడలోని బుద్దిష్టిలు ఎస్‌సి, ఎస్‌టి, బిసి సంఘాలను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఎస్‌సి కమీషన్, ఛైర్మెన్‌లతో పాటు హోం మంత్రి, డిజిపిలకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీని కలసిన కురబసంఘం రాష్ట్ర అధ్యక్షులు

**మదనపల్లె, జూలై 16 ప్రభాతవార్త :**



భారతీయ జనతాపార్టీ జాతీయ నాయకులు, రాష్ట్ర శాసనమండలి సభ్యులు సోమువీర్రాజును బుధవారం రాజమండ్రిలోని ఆయన స్వగృహంలో కురబసంఘం రాష్ట్ర అధ్యక్షులు, బిజెపి నేత జబ్బల శ్రీనివాసులు కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువతో సన్మానించి సత్కరించారు. అనంతరం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్‌ను కలిశారు. బిజెపి బలోపేతానికి తీసుకోవాల్సి నచర్యలపై ఆయన సూచించారు. ఆయనతో పాటు కురబ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**( అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)**

మునిసిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ బుధవారం పురపాలక కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులు అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం వెంటనే వేతనాలు పెంచాలని, కేటగిరి నిర్ణయంలో జరిగిన పొరపాట్లను జి.ఓ ఎంఎస్ నెంబర్ 11 ద్వారా సరిదిద్దాలని, ఇంజనీరింగ్ మరియు పారిశుద్ధ్య కార్మికులందరికీ షరతులు లేకుండా సంక్షేమ పథకాలు అందించాలని, వయోపరిమితి 62 ఏళ్లకు పెంచాలని, గ్రాట్యుటీ చెల్లించాలని కోరారు. ఎన్ ఎం ఆర్, బదిలీ, కోవిడ్, క్లాప్ డ్రైవర్లకు జీవో 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని, చట్టబద్ధమైన సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత 20 రోజుల నుండి వివిధ రూపాలలో ఆందోళనలు చేపడుతున్నా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ తాము రాష్ట్రవ్యాప్త సమ్మెకు సిద్ధమవుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిప ల్ ప్రధాన కార్యదర్శి పీవీ రమణ, లక్ష్మిదేవి, ప్రసాద్, ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ అవార్డ్స్ నమోదుకు తేదీ పొడిగింపు

**ఎడ్యుకేషన్ జూలై 16 ప్రభాత వార్త**

వై.యస్.ఆర్ జిల్లాలోని ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు భారత ప్రభుత్వం, విద్య శాఖ, న్యూ ఢిల్లీ వారు జాతీయ ఉపాధ్యాయ అవార్డ్సు 2025 నకై అర్హత గల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల నుంచి ఆన్లైన్ ద్వారా దరఖాస్తుల కు ఆహ్వానం నమోదునకు 17 వ తేదీ వరకు మరియు దరఖాస్తులను సమర్పించుటకు 20 వ తేదీ వరకు పొడగించారని పాఠశాల విద్య శాఖా కమీషనర్, ఆంధ్ర ప్రదేశ్, అమరావతి వారు తెలియజేసారు. కావున జిల్లా నందు పనిచేస్తున్న అర్హత / ఆసక్తి గల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మరియు అర్హత గల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు online ద్వారా తమ దరఖాస్తులను నిర్ణీత సమయం లోపల సమర్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారి తెలియజేశారు.

## తాగునీటి సమస్య పరిష్కరించండి

**తంబళ్లపల్లె జూలై 16 ప్రభాతవార్త ః**



తంబళ్లపల్లె మండలంలో తాగునీటి సమస్యలను గుర్తించి యుద్ధ ప్రాతిపదికన పరిష్కారానికి కృషి చేయాలని కార్యదర్శులను ఎంపీడీవో థామస్ రాజా ఆదేశించారు. బుధవారం పరసతోపు పంచాయతీ బూదలవారిపల్లె లో తాగునీటి సమస్య ఏర్పడిందని గ్రామస్తులు ఎంపీడీవోకు మొరపెట్టుకున్నారు. ఆయన వెంటనే స్పందించి ఆ గ్రామానికి తాగునీటి సమస్య పరిష్కారానికి మోటారు మరమ్మత్తులతోపాటు పశువులకు తాగునీటి తొట్టెను వెంటనే నిర్మించాలని బోర్ మెకానిక్ మాధవరెడ్డి,ఏపీవో అంజనప్ప కు సూచించారు. అదేవిధంగా మండలంలో తాగునీటి సమస్యలపై సంబంధిత సచివాలయ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి తాగునీటి సమస్యలు వస్తే వెంటనే పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత నివ్వాలని ఆదేశించారు. తాగునీటి సమస్యపై స్పందించిన తీరుపై ఎంపీడీవో థామస్ రాజాను బూదలవారిపల్లె గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రధానమంత్రి సురక్ష. భీమా యోజన...



**ఓబులవారిపల్లి జూలై 16 ప్రభాతవార్త**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధానమంత్రి సురక్ష బీమా ద్వారా 20 రూపాయలు చెల్లించి సభ్యత్వం పొందిన తర్వాత ఏదైనా ప్రమాదవశాత్తు అవయవాలు దెబ్బతిన్న లేక మృత్యువాత పడ్డ వారికి రెండు లక్షల రూపాయలు ప్రమాద బీమా సౌకర్యం పొందవచ్చునని అధికారులు ఎల్డీఎం ఆంజనేయులు సూచించారు అంతేకాకుండా 436 తో స్టేట్ బ్యాంకులో ఖాతా.దారులు వారి వారి అకౌంటు ద్వారా బీమా కట్టుకుంటే వారికి కూడా ఈ భీమ సౌకర్యం పొందవచ్చును అన్నారు. ఇటీవల మరణించిన ఓబులవారిపల్లి మండలం చిన్నవరంపాడు మరియు బంతి వారి పల్లి గ్రామాలకు చెందిన లక్ష్మయ్య మరియు కొప్పుల రవికుమార్ జవాది లక్ష్మయ్య కుటుంబాలకు వారి సతీమణులకు రెండు లక్షల రూపాయలు భీమా సౌకర్యం ద్వారా చెక్కులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రంకౌన్సిలర్ లు హరిబాబు పి ప్రతాప్ కే శ్రీహరిబాబు సుబ్బరాయుడు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో గాయపడ్డ మహిళ మృతి

**రామసముద్రం జులై 16 ప్రభాతవార్త**

మండలంలోని చెంబకూరు గ్రామపంచాయతీలోని బలిజపల్లె క్రాస్ వద్ద గత నెల 21న గుర్తుతెలియని వాహనం ఢీకొని దిగువపల్లె లక్ష్మీ నరసమ్మ ,శ్రీనివాసులు మృతి చెందిన విషయం తెలిసిందే. వాహనం ఢీకొని కృష్ణమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితి విషమించడంతో మదనపల్లిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం కృష్ణమ్మ మృతి చెందారు. మృతి చెందిన కృష్ణమ్మను పోస్ట్ మార్టం నిమిత్తం మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# అధైర్య పడవద్దు..అండగా ఉంటాం..

**మృతుల కుటుంబాలకు. ముక్కారూపానందరెడ్డి**

**ఫౌండేషన్ ద్వారా.. 50,000 ఆర్థిక సహాయం..**

**ఓబులవారిపల్లి జూలై 16 ప్రభాతవార్త**

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కడప చెన్నై ప్రధాని రహదారి రెడ్డిపల్లి కట్ట వద్ద. మామిడికాయలు లారీ బోల్తాపడడంతో అందులో ప్రయాణిస్తున్న 19 మందిలో తొమ్మిది మంది ఎస్టీలు మృతి చెందడం ఎంతో బాధాకరమని చెప్పుకుంటా గ్రామంలో మృతుల కుటుంబంలో ఒకే కుటుంబంలో నలుగురు మరణించడం బాధాకరమని ఈ దురదృష్ట ఘటన జరగటం చాలా విచారకరమన్నారు మృతి చెందిన కుటుంబాలకు ఒక కుటుంబానికి 50వేల రూపాయలు చొప్పున ముక్కారూపానందరెడ్డి ఫౌండేషన్ ద్వారా అందజేయడం జరుగుతుందని కూడా చైర్మన్. రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి భరోసా ఇచ్చారు అనంతరం ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాటాడుతూ మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామని అండగా ఉంటాం అధైర్పడవద్దని రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందేలా తమ వంతు కృషి చేస్తామని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రతి ఎకరాకు పదకొండు నెలలు సాగు నీరు అందిస్తాం

### తుంగభద్ర హెచ్.ఎల్.సి ప్రాజెక్టుల కమిటీ ఛైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి

**పులివెందుల,జూలై 16, ప్రభాత వార్త:**



సమావేశంలో మాట్లాడుతున్న మరెడ్డి జోగిరెడ్డి

పులివెందుల లోని ప్రతి ఎకరాకు పదకొండు నెలలు నీళ్లు అందిస్తామని తుంగభద్ర హెచ్ఎల్సి ఛైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి అన్నారు.కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి వ్యాఖ్యలను తుంగభద్ర హెచ్ఎల్సి ఛైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి ఖండించారు. స్థానిక తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి ఎకరాకు డ్రిప్ ఇవ్వడం జరిగిందన్నారు.వైసీపీ ప్రభుత్వంలో ఒక్క రైతు కు డ్రిప్ ఇవ్వలేదన్నారు. వైసిపి ప్రభుత్వంలో పంప్ హౌస్ ల మరమ్మత్తుల నిర్వహణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. చిత్రావతి రిజర్వాయర్ కింద 15 పంప్ హౌస్ లు ఉన్నాయని ఒక్క పంప్ హౌస్ లో కూడా ప్రాబ్లం లేదని కేవలం ఎర్రబెల్లి, భూమయ్యగారి పల్లి పంప్ హౌస్ లలో మాత్రమే ట్రాన్స్ఫార్మర్లు చెడిపోయా యని అవి కూడా రిపేర్ అవుతాయని రిపేర్ అయిన వెంటనే నీళ్లను వదులుతామ ని అన్నారు.ఎర్రవల్లి పంప్ హౌస్ కు సంబంధించిన రైతుకు వైసిపి ప్రభుత్వం లో డబ్బులు చెల్లించలేదనీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ రైతు కు డబ్బులు వచ్చేలా చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.వైసీపీ ప్రభుత్వంలో బిల్లులు చేసుకున్న పంప్ హౌస్ లకు ట్రాన్స్ఫార్మర్లు సరఫరా కూడా చేయలేదన్నారు.కూటమి ప్రభుత్వం ట్రాన్స్ఫార్మర్ల నిర్వహణకు కోటి రూపాయలు బడ్జెట్ ను విడుదల చేయడం జరిగిందన్నారు.వైసిపి ప్రభుత్వంలో కేవలం మూడు నెలలు మాత్రమే కెనాల్ లో నీళ్లు ఇచ్చారని, కూటమి ప్రభుత్వంలో పదకొండు నెలలుగా నీళ్లు సరఫరా చేస్తూన్నామన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల మండలం నాయకులు అమర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులుగా కొండాపురం గురు ప్రసాద్

**ప్రొద్దుటూరు జూలై 16 ప్రభాతవార్త**



ప్రొద్దుటూరు భారతీయ జనతా పార్టీ అభివృద్ధికై గత 35 సంవత్సరాలుగా సేవ లందిస్తున్న క్రియాశీలక కార్యకర్త కొండాపురం గురు ప్రసాద్ కు బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులుగా నియమించింది. బిజెపిలో ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడిగా మరియు క్రియాశీలక సభ్యునిగా అంకితభావంతో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలోపేతం కోసం చేసిన సేవలను గుర్తించి ఆయనను స్టేట్ కౌన్సిల్ సభ్యులుగా నియమించడం సంతోషకరమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి కృష్ణ ప్రదీప్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కృష్ణ ప్రదీప్ రెడ్డి కొండా పురం గురు ప్రసాద్ ను ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో మరెన్నో గొప్ప పదవులు చేపట్టి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రొద్దుటూరు అసెంబ్లీ కో కన్వీనర్ పర్లపాడు గౌరీ శంకర్ మాట్లాడుతూ పార్టీ నందు క్రియాశీలక పాత్ర పోషించిన గురు ప్రసాద్ కు స్టేట్ కౌన్సిల్ సభ్యులుగా బాధ్యతలు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. కష్టపడే వారికి భారతీయ జనతా పార్టీ నందు ఎప్పటికీ మంచి అవకాశం లభిస్తుంది అన డానికి ఇదే నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా స్టేట్ కౌన్సిల్ మెంబర్ కొండాపురం గురు ప్రసాద్ మాట్లాడుతూ పార్టీలో గత 35 సంవత్సరాలుగా చేస్తున్నటువంటి సేవలకు పార్టీ నన్ను ఎప్పటినుంచో గుర్తించిందని, తనపై నమ్మకం ఉంచి స్టేట్ కౌన్సిల్ సభ్యులుగా తాను బాధ్యతగా నిర్వహించి పార్టీ అభివృద్ధికి మరింతగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సుగుమంచిపల్లె రవి శంకర్, రాజుపాలెం మండల అధ్యక్షుడు ముల్లా అహ్మద్ యువమోర్చా నగర అధ్యక్షుడు వరప్రసాద్ రెడ్డి మరియు సతీష్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి

# కృతజ్ఞతలు తెలియజేసిన బద్వేలు ఆర్యవైశ్యులు

### అమరజీవి కాంస్య విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన పలువురు ఆర్యవైశ్య నాయకులు

**బద్వేలు అర్బన్, జూలై 16, (ప్రభాత వార్త)**



ప్రముఖులు ముఖ్యమంత్రి చంద్రబాబు నా యుడు మంత్రి లోకేష్ సహకారంతో అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరి యల్ ట్రస్ట్కు స్థలం కేటాయించడం పట్ల బద్వేల్ పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ ఆర్య వైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో బుధవారం హర్షం వ్యక్తం చేస్తూ సాయంత్రం సిద్ధవటం రోడ్డులోని అమరజీవి పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, పలువురు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ ఆర్యవైశ్యులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మృతి వనముకు 6, ఎకరాల 80 సెంట్లు స్థలం కేటాయించి అందుకు సంబం ధించిన డాక్యుమెంట్లను కూడా ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దుండే రాకేష్ కు అందజేయడం సంతోషకరమన్నారు, ఈ కార్యక్రమంలో పలువురు వ్యాపారస్తులు, ఆర్యవైశ్య ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వానికి ఆర్యవైశ్యులు రుణపడి ఉంటారు :

పేద ఆర్యవైశ్యుల అభివృద్ధికి 30 కోట్లు కేటాయించడం,శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం అధికారికంగా నిర్వహించి పెనుగొండలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమ్మవారికి పట్టు వస్త్రాలు అందజేయడం,పొట్టి శ్రీరాములు వర్ధంతి రోజుని ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవంగా నిర్వహిస్తామని హామీ ఇవ్వడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొందూరు నారాయణ కృతజ్ఞతలు చేస్తున్నామన్నారు, విశేష కృషి చేసిన పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ మంత్రి టి జి భరత్,స్టేట్ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ దూండీ రాకేష్కి ప్రత్యేక అభినందనలు తెలపడం జరుగుతుందన్నారు, ఈ కార్యక్రమంలో తుమ్మలపెంట సురేష్ బాబు, తులసి వెంకట శివ నారాయణ, వడ్లపూడి నాగభూషణం, సెక్రటరీ కొలిశెట్టి నాగరాజ, మునగా చలమయ్య, దర్శి వెంకటే శ్వర్లు, ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్, సగల సురేష్ బాబు, వైభవ్ ప్రసాద్, జొన్నలగడ్డ సుధాకర్ (వస్త్రం) సము ద్రాల పుల్లయ్య, మెంటా వెంకట నాగేంద్ర, శ్రీకాకుళం వెంకటసుబ్బయ్య, మదళ్లపల్లె శేఖర్, ప్రభాకర్ చిన్ని సురేష్ బాబు పత్తి రాజా గారి శ్రీనివాసులు దస్తవేముల నాగ మహేష్ గురుమూర్తితో పాటు పలు వురు పాల్గొన్నారు.



# వైసిపి పాలకవర్గంలో కుంటుబడిన అభివృద్ధి..

**కడప కార్పొరేషన్, జూలై 16 ప్రభాతవార్త:**



వైసిపి పాలకవర్గం నిర్వహణ కారణంగా కడప నగరంలో తాగు నీటి సమస్య ఏర్పడిందని, మీరు సురేష్ బాబు, కడప ఎమ్మెల్యే అంజద్ భాషా చేసింది ఏమీ లేదని ఎమ్మెల్యే మాధవిరెడ్డి, కడప టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి లు విమర్శించారు. కార్యక్రమంలో అబ్బాయి వంశీ, కుళ్ళు శ్రవణ్ కుమార్ రెడ్డి, చంద్ర నాగభూషణం బాబు, డాక్టర్ మురళీమోహన్ డాక్టర్ పి. ప్రత్యూష, టిడిపి నేతలు రెడ్డయ్య, ఈదుల జగన్మోహన్, శ్రీహరి, ధనుంజయ పాల్గొన్నారు.

# గ్రామ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ ప్రోగ్రాం తనిఖీ

**పీలేరు జూలై 16 ప్రభాతవార్త:**



పరిశీలనకు వచ్చిన కేంద్రం సభ్యులు

కలికిరి మండలం గుట్ట పాలెం గ్రామ పంచాయతీలో బుధవారం 20 25 గుట్టపాలెం గ్రామంలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ 2025 కార్యక్రమాన్ని బుధవారం కేంద్ర బృంద సభ్యుడు గోవింద స్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో పారిశుద్యం, మురుగనీటి నిర్వహణ, తడి చెత్త పొడి చెత్త సక్రమ నిర్వహణ, ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ సందర్శించి కంపోస్ట్ తయారీ గురించి మరుగుదొడ్ల వినియోగం గురించి గ్రామాల్లోని కుటుంబాలతో అడిగి తెలుసుకున్నారు అంగన్వాడి సెంటర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పాఠశాలల్లోని మరుగుదొడ్లు సామూహిక మరుగుదొడ్లు వినియోగం పారిశుద్ధ్య నిర్వహణ పారిశుద్ధ్య పరిస్థితులు గురించి సర్వే నిర్వహించి ఆ గ్రామపంచాయతీలకు ర్యాంకులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు,ఈ కార్యక్రమములో సర్పంచ్ డిప్యూటీ ఎంపీడీవో మహమ్మద్ రియాజుదీన్ గారు , కలికిరి రిసోర్స్ పర్సన్ శంకర్, పంచాయతీ కార్యదర్శి తిమ్మారెడ్డి రెడ్డి, ఇంజనీరింగ్ సహాయకులు చక్రపాణి ,వెల్ఫేర్ సహాయకులు అరుంధతి, హేడ్ మాస్టర్, ఎల్లారెడ్డి, టీచర్స్, సురేంద్ర రెడ్డి,చంద్రశేఖర్, అంగన్వాడీ టీచర్ నూర్జహాన్, ఆశా వర్కర్, శామలమ్మ సంఘమిత్ర సభ్యులు ఏఎన్ఎం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మా ఇళ్ళకు స్మార్ట్ మీటర్లు వద్దు

### సిపిఎంచే ముఖ్యమంత్రికి లేఖలు

**మదనపల్లె, జూలై 16 ప్రభాతవార్త :**



కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

మా ఇళ్ళకు స్మార్ట్ మీటర్లు వద్దంటూ సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం ముఖ్యమంత్రికి ప్రజలు మెయిల్ ద్వారా లేఖలు పంపారు. పట్టణంలోని విజయనగర్ కాలనీ, శివాజినగర్, మదనపల్లె ప్రాంతంలో సిపిఎం ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాలు పంచుతూ క్యూఆర్ కోడ్ ఆధారంగా ముఖ్యమంత్రికి లేఖ రాశారు. ఈసందర్బంగా సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజలపై భారాలు వేసే ప్రీపైడ్ విద్యుత్ స్మార్ట్ మీటర్లను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబునాయుడు, నారాలోకేష్లు స్మార్ట్ మీటర్లు పెట్టానుకొన్న వైసిపి ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారని నేడు కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల ఒప్పందాన్ని అమలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ప్రజా ఆమోదం లేకుండా ప్రజల ఇళ్ళకు కూడా బలవంతంగా స్మార్ట్ మీటర్లు అమర్చుతున్నారన్నారు. విద్యుత్ బిల్లుల్లో ప్రజలపైనే భారంగా పడే విధంగా మీటర్లు అమర్చుతున్నారన్నారు. రీచార్జ్ తరహాలో మీటర్లు అమర్చడం వల్ల కరెంటు బిల్లు ఒక్క నెల కట్టకపోతే రెండవ నెలలో కట్టే సౌకర్యం ఉండదు అన్నారు. ప్రజలకు నష్టం చేకూర్చే స్మార్ట్ మీటర్ల విధానాన్ని ప్రభుత్వం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ప్రభాకర్రెడ్డి, కాలనీ వాసులు వెంకటాద్రి, చలపతి, శ్రీరాములు, మహేష్, భాగ్యలక్ష్మి, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్పీసీఎల్ ప్లాంట్లో సిబ్బందికి అవగాహన కోసం మాక్ డ్రిల్

### కడప ఏఆర్ అడిషనల్ ఎస్పీ రమణ

**సిద్ధవటం జూలై 16 ప్రభాతవా ర్త**



పరిశ్రమలలో బాంబు బెదిరింపులపై సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని కడప ఏఆర్ అడిషనల్ ఎస్పీ రమణయ్య సూచించారు. మండలంలోని భాకరాపేట సమీపంలో ఉన్న హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్పీసీఎల్) ప్లాంట్లో కడప ఏఆర్ అడిషనల్ ఎస్పీ రమణయ్య ఆధ్వర్యంలో బుధవారం ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు బాంబు బెదిరింపులపై సంబంధిత సిబ్బందికి అవగాహన మరియు ప్రతిస్పందన డ్రిల్ను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అత్యవసర పరిస్థితుల సమయంలో ఉద్యోగుల అప్రమత్తతను పెంచేందుకు ఉపయోగపడుతుందన్నారు. భద్రతా ప్రమాణాలు మరియు చర్యలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. డ్రిల్ సమయంలో ప్లాంట్ నుండి సురక్షితంగా ఖాళీ చేయించామన్నారు. పరిసర భద్రత, బాంబు స్క్వాడ్తో సమన్వయం వంటి చర్యలు చేపట్టామన్నారు. సమష్టిగా స్పందించిన సిబ్బంది మరియు భద్రతా బృందాల పనితీరును అధికారులు అభినందించారు. ఈ తరహా అవగాహన కార్యక్రమాలు పరిశ్రమ భద్రతను బలోపేతం చేస్తాయని వారు పేర్కొన్నారు. హెచ్పీసీఎల్ ప్లాంట్ లో భద్రతా చర్యల్లో భాగంగా బాంబ్ థ్రెట్ మాక్ డ్రిల్ ను నిర్వహించారు. ఈ మాక్ డ్రిల్ కార్యక్రమంలో కడప పరిశ్రమల శాఖ భద్రతాధికారి, హెచ్పీసీఎల్ భాకరాపేట ప్లాంట్ చీఫ్ డిపో మేనేజర్ సతీష్, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్ ఇంచార్జ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ శివ రాముడు, మరియు సిబ్బంది డాగ్ స్క్వాడ్ టీం సభ్యులు పాల్గొన్నారు.

## చల్లని తల్లి దుర్గలమ్మ కు దీపాలు,

# బోనాలు మోసి మొక్కలు చెల్లించుకున్న భక్తులు

**రామసముద్రం జూలై 16 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని బిసి కాలనీ లో వెలిసిన దుర్గలమ్మ అమ్మ వారికి మంగళవారం,బుధవారం అమ్మవారికి మహిళలు ఉదయం ఉపవాస దీక్ష లతో దీపాలు, బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. తెల్లవారి జామునుంచే తరలి వస్తున్న భక్తులతో ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. చుట్టు పక్కల ఉన్న గ్రామాల నుండి ఇంటి ఇంటికి దీపం అమ్మ వారికి సమర్పించారు. బంధువులతో చుట్టు పక్కల గ్రామాలనుండి వచ్చిన భక్తులతో మండల కేంద్రంలో సందడి. ఆలయ పూజారి అమ్మ వారికి మహా హారతి, కుంకుమ, పుష్ప అర్చనలు నిర్వహించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

# గిరీష్ రెడ్డి దాతృత్వం అభినందనీయం

**పెనగలూరు జూలై 16 ప్రభాతవార్త**



తలమంచి చారిటబుల్ ట్రస్టు ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు, దాతృత్వాలు చేస్తున్నటువంటి హైదరాబాదులో స్థిరపడిన పి. కొత్తపల్లి నివాసి తలమంచి గిరీష్ రెడ్డి దాతృత్వం అభినందనీయమని పెనగలూరు ఎస్సై బి రవి ప్రకాష్ రెడ్డి అన్నారు. తలమంచి చారిటబుల్ ట్రస్టు ద్వారా పది లక్షల రూపాయలతో పెనగలూరు పోలీస్ స్టేషన్ ను ఆధునికరించామని అన్నారు. ఈ సందర్భంగా బుధవారం దాతగిరి ష్ రెడ్డి తో పాటు కొత్తపల్లి యూత్ సభ్యులకు ఎస్ఐ సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శిథిలావస్థకు చేరుకున్న స్టేషన్ భవనాన్ని అన్ని హంగులతో తాను సుందరంగా తీర్చిదిద్దాలనుకున్నాను. పెనగలూరు గ్రామపంచాయతీలో గిరీష్ రెడ్డి చారిటబుల్ చేస్తున్న సేవా కార్యక్రమాలను చూసి స్టేషన్ భవనాన్ని, పరిసరాలను ఆధునికరించాలని తలమంచి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సహకారం అందించాలని కోరగా వెంటనే గిరీష్ రెడ్డి వెంటనే స్పందించి తమ ట్రస్టు ద్వారా 10 లక్షలు మంజూరు చేశారు. ఆ నిధులతో ఎస్ఐ రవి ప్రకాష్ రెడ్డి కంప్యూటర్ గది, సిబ్బంది వేచి యుండు గది, తన చాంబరు, మరో ప్రత్యేక గది తోపాటు స్టేషన్ముందు భాగాన్ని గ్రానైట్లుతో సుందరంగా తీర్చి దిద్దారు. సన్మాన కార్యక్రమం అనంతరం గిరీష్ రెడ్డి తో కలిసి కార్య సిద్ధి వినాయక స్వామి దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పి. కొత్తపల్లి గ్రామ పెద్దలు ఆకుల చిన్న, మీగడ విశ్వనాథరెడ్డి, ఏ నరేంద్ర, జి పెంచలయ్య, శివారెడ్డి,మస్తాన్ మహబూబ్ బాషా,అబ్బిరెడ్డి,రహిమాన్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలు పరిష్కారంలో ముందంజ



**లక్కిరెడ్డిపల్లి జూలై 16, ప్రభాత వార్త**

ప్రజా సమస్యలు పరిష్కారంలో తెలుగుదేశం ప్రభుత్వం ముంజందలో ఉంటుందని రోడ్డు రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తనయుడు నిచ్చల్ నాగిరెడ్డి మండల టిడిపి ఇన్చార్జి యనమల మదనమోహన్ పేర్కొన్నారు సుపరిపాలన తొలి అడుగు డోర్ టు డోర్ కార్యకలో భాగంగా బుధవారం లక్కిరెడ్డిపల్లి గంగనపల్లి చింతకుంట వాండ్లపల్లి గ్రామాలలో బైకు ర్యాలీ నిర్వహించి అనంతరం ఇంటింట ప్రచార నిర్వహించి ప్రభుత్వ పథకాలపై ఆరా తీశారు ఈ సందర్భంగా ముందుగా గంగనపల్లిలో 10 లక్షలతో వేసిన మంచినీటి పథకం బోరు పైపులైన్ ద్వారా కుళాయిలు అమర్చి గ్రామంలో బోరును ప్రారంభించి కుళాయికు నీళ్ల వదిలారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ప్రభుత్వం టిడిపి అన్నారు ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం కుటుంబంలో ఎంతమంది పిల్లలు అందరికీ ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఒంటరి మహిళ వికలాంగులకు పెన్షన్లు ,6000 కిడ్నీ కాలేయము యాదిగస్థులకు నెలకు పదివేల రూపాయలు అంగవైకల్యం కలిగిన వారికి 15 వేల రూపాయలు ప్రభుత్వం అందిస్తుంది అన్నారు త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతు ఖాతాలో డబ్బులు రాష్ట్రంలో ఎక్కడ చూసినా అన్న క్యాంటీన్లు పునరుద్ధరణ జరుగుతున్నాయని ప్రతి పేదవాడికి అన్నం పెట్టడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు మండలంలో ఎలాంటి సమస్యలు ఉన్నా తక్షణమే మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరిస్తామన్నారు అందించామన్నారు ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా చేపడతారని ఆయన అన్నారు అనంతరం ప్రతి గ్రామంలోనూ నిచ్చన్ రెడ్డికి ఘన స్వాగతం పలికి గజమాలతో సన్మానాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షఫినాయక్ బిజెపి మండల అధ్యక్షుడు కొండూరు వెంకటరామరాజు మద్దిరేవుల సింగల్ విండో ప్రెసిడెంట్ దేవానందరెడ్డి సిద్ధక వెంకట్రామిరెడ్డి మసూద్ ముక్తార అహ్మద్ జె కె రెడ్డి కావలి ఆంజనేయులు జిల్లా దళిత ఐక్యవేదిక అధ్యక్షుడు ఓబులేసు, సంకారపు జయరాం, తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లె విద్యార్థులకు

# అంతర్జాతీయ వేదికపై అరుదైన అవకాశం

### త్రోబాల్, ఉడ్బాల్ పోటీలకు ఎంపికైనా జ్ఞానాంబిక విద్యార్థులు

**మదనపల్లె క్రైమ్ జూలై 16 ప్రభాతవార్త.**



శ్రీజ్ఞానాంబిక డిగ్రీ కళాశాల విద్యార్థులు అంతర్జాతీయ త్రోబాల్, ఉడ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల కరస్పాండెంట్ రాటకొండ గురుప్రసాద్ తెలిపారు. గత నెల మహారాష్ట్రలోని నాగ్పూర్లో జరిగిన జాతీయస్థాయి ఉడ్బాల్ పోటీల్లో శ్రీజ్ఞానాంబిక డిగ్రీ కళాశాల విద్యార్థులు సతీష్ (పురుషుల విభాగం), జానకమ్మ (మహిళల విభాగం) అద్భుత ప్రతిభ కనబరచటం తో వారు ఇద్దరు జాతీయ జట్టుకు ఎంపికయ్యారన్నారు. ఆగష్టు నెలలో ఇండోనేషియాలో జరగనున్న అంతర్జాతీయ ఉడ్బాల్ పోటీల్లో భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించనున్నారన్నారు. అలాగే చెన్నైలో నిర్వహించిన జాతీయస్థాయి త్రోబాల్ పోటీల్లో ప్రతిభ చూపిన శ్రీజ్ఞానాంబిక తమ విద్యార్థి పురుషోత్తం కూడా జాతీయ త్రోబాల్ జట్టుకు ఎంపికయ్యారన్నారు. పురుషోత్తం శ్రీలంకలో జరగనున్న అంతర్జాతీయ త్రోబాల్ పోటీల్లో దేశ జట్టు తరపున పాల్గొంటారన్నారు. ఈ ముగ్గురు క్రీడాకారులకు విదేశాలకు వెళ్లి రావడానికి అయ్యే ఖర్చుల నిమిత్తం కళాశాల తరపున ఒక్కొక్కరికి రూ. 50,000 చొప్పున మొత్తం రూ. 1.50 లక్షల నగదును అందజేసినట్లు కరస్పాండెంట్ గురుప్రసాద్ తెలిపారు. మదనపల్లి చరిత్రలో ఇటువంటి అరుదైన అవకాశం తమ కళాశాల విద్యార్థులకు రావడం అదృష్టంగా భావిస్తున్నమన్నారు. జాతీయ జట్లకు ఎంపికైన ఈ విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి, పీడీ శరత్, పీఈటీ జగదీష్ అభినందించారు.





కడప జిల్లా

పోరుమామిళ్ళ, జమ్మలమడుగు, చెన్నూరు, కొండాపురం, ఎర్రగుంట్ల రూరల్, గోపవరం, అట్లూరు, సికెదిన్నె, కడపక్రైమ్

అన్నమయ్య జిల్లా

కలికిరి, వాయల్పాడు, రైల్వేకోడూరు, వీరబల్లి, రాయచోటి, నందలూరు, కలకడ

ఇంటర్వ్యూ తేది : 19.07.2025

మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.

సెల్ నెం. 9848787289, 8919566086